నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## ప్రకాశం బాపట్ల
మంగళవారం 28 జనవరి 2025 పేజీలు 8



# గ్రామాభివృద్ధిలో సాగునీటి, సహకార సంఘాలు కీలకం

**ప్రతి ఎకరానికి సాగునీరు అందేలా సమష్టిగా కృషి**

**గడిచిన ఐదేళ్లలో సాగునీటి వ్యవస్థ నిర్వీర్యం చేసిన గత ప్రభుత్వం**

**ప్రాజెక్టులకు గేట్లు బిగించిన ఘనత సీఎం చంద్రబాబునాయుడిది**

**సాగునీటి సంఘాల అధ్యక్షులు, శాఖాధికారుల సమీక్షలో మంత్రి గొట్టిపాటి రవికుమార్**

అద్దంకి, మేజర్‌న్యూస్: గ్రామాభివృద్ధిలో సాగునీటి సంఘాలు, సహకార సంఘాలు కీలకంగా ఉన్నట్లు రాష్ట్ర విద్యుత్తు శాఖామంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. నాగార్జునసాగర్ కుడికాలువ పరిధి అద్దంకి బ్రాంచ్ కాలువ ఆయకట్టులోని అద్దంకి, పర్చూరు నియోజక వర్గాల సాగునీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులు, డైరక్టర్లతో నీటిపారుదల శాఖ అధికారుల సమీక్షా సమావేశం జరిగింది. ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఉప్పలపాటి చక్రపాణి అధ్యక్షతన మిగతా 3లో



**కూటమి ఏర్పడిన ఎనిమిది నెలల్లోనే సుపరిపాలన**

**కంచర్లవారిపల్లె జడ్పీ హైస్కూలు సందర్శన**

**భోజనం వడ్డించి విద్యార్థులతో కలిసి భుజించిన మంత్రి, ఎమ్మెల్యే ఉగ్ర**

**రూ.2 కోట్ల వ్యయంతో 'పల్లెపండుగ' సిసి రోడ్లు ప్రారంభించిన మంత్రి స్వామి, ఎమ్మెల్యే ఉగ్ర**



# గ్రామాలభివృద్ధికి ప్రాధాన్యత

కనిగిరి, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి చెప్పారు. సోమవారం పి.సి.పల్లి గ్రామంలో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో 'పల్లె పండుగ'లో భాగంగా నిర్మించిన సి.సి రోడ్లకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొన్ని దశాబ్దాల పాటు సిమెంట్ రోడ్ల కోసం ఎదురు చూసిన ప్రజలకు తమ ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలలలోనే వారి ఆకాంక్షలను నెరవేర్చామ న్నారు. ఇందు కోసం ఎమ్మెల్యే ఉగ్ర మిగతా 3లో

# విద్యార్థినుల చదువుకు మరింత ప్రోత్సాహం



**విద్యాభ్యాసానికి ఇబ్బంది లేకుండా మంత్రి గొట్టిపాటి రవికుమార్ చర్యలు**

**6,7,8,9 తరగతులకు త్వరలోనే మరో 10 వేల సైకిళ్ల పంపిణీకి ప్రణాళిక**

**రోటరీ క్లబ్ నెదర్లాండ్స్ సాయంతో 224 సైకిళ్లు అందజేసిన మంత్రి గొట్టిపాటి**

అద్దంకి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులను చదువు వైపు ప్రోత్సహించేలా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మరో ముందడుగు వేశారు. సుదూర ప్రాంతాల నుంచి చదువుకునేందుకు అద్దంకి పట్టణానికి వస్తున్న 8, 9 తరగతులకు చెందిన 224 మంది పేద విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు. విద్యార్థినులు ఎటువంటి ఇబ్బంది లేకుండా తమ చదువులు కొనసాగించాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆకాంక్షించారు. సొంత నిధులు, నెదర్లాండ్స్ రోటరీ క్లబ్‌తో పాటు కొందరు దాతల సహాయంతో విద్యార్థినులకు సైకిళ్లను అందజేశారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత




విద్యార్థులు కూడా మిగిలిన వారితో చదువులో పోటీపడాలని అభిలషించారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రకాశం జిల్లాలో ఎక్కువ మంది పేదలు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యాభ్యాసం చేస్తుంటారని వెల్లడించారు. అటువంటి వారు స్కూల్‌కు రావాలన్నా సరైన రవాణా సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, వారి చదువులు ఆగకూడదన్న మంత్రి అద్దంకి నియోజకవర్గ పరిధిలో ఉన్న సుమారు 40 ప్రభుత్వ పాఠశాలల బాలికలకు సైకిళ్లను ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. మంత్రి గొట్టిపాటి ఔదార్యానికి విద్యార్థులు తమ కరతాళధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు.

**రూ.5 కోట్ల వ్యయంతో ఏడాదిలో 10 వేల సైకిళ్ల పంపిణీ**

ప్రస్తుతం 8, 9 తరగతుల బాలికలకు సైకిళ్లు ఇచ్చామని తెలిపిన మిగతా 3లో



5లో...

# హెల్మెట్ ప్రయాణం సురక్షితం

**అవగాహన బైక్ ర్యాలీని ప్రారంభించిన జేసీ గోపాలకృష్ణ**

# చిన్నారులకు బంగారు బాల్యాన్ని ఇద్దాం

**గుండె జబ్బులకు కార్పొరేట్ వైద్యసేవలు ఉచితం**

**జిజిహెచ్‌లో ఉచిత చిన్నపిల్లల గుండె వైద్యశిబిరం**

**స్క్రీనింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**


ఒంగోలు, మేజర్‌న్యూస్: జిజిహెచ్ ఆవరణలో బాల భవిత కేంద్రంలో జరుగుతున్న గుండె జబ్బుల (పుట్టుకతో) స్క్రీనింగ్ క్యాంపును జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్



అన్సారియా పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా స్క్రీనింగ్ చెయ్యబడ్డ వారి కోసం ఈ క్యాంప్స్ నిర్వహిస్తున్నామని, ఈ రోజు 60 మందికి స్క్రీనింగ్ చేస్తున్నామని, వీరిలో తొమ్మిది మందికి చికిత్స అవసర మని అపోలో వైద్యులు తెలిపారు. ఈ సందర్భగా హాజరైన తల్లిదండ్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తొలి దశలో జబ్బును గుర్తించి మీరు స్క్రీనింగ్ కోసం ముందు వచ్చార న్నారు. చిన్న పిల్లల గుండె జబ్బుల చికిత్స నిమిత్తం చెన్నై అపోలో వారితో ఒప్పందం జరిగిందని, వారి వైద్యుల పర్వేక్షణలో ప్రస్తుతం

మిగతా 3లో

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్)నుండి అమృతలూరు మండలం తురుమెళ్ళ గ్రామానికి చెందిన కొసరాజు నాగశ్రీ,పెద పూడి గ్రామానికి చెందిన పెదపూడి ప్రకాశరావు, భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామానికి చెందిన పప్పల లోహిత లు అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేఇంచు కున్నారు.చికిత్స కోసం అయిన బిల్లు లను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో కొసరాజు నాగశ్రీ కి రూ 50,786 లు,పెదపూడి ప్రకాశరావు కు రూ29,571లు,పప్పల లోహితకు రూ 18,000లు మొత్తం రూ 98,357లు మంజూరు చేసి యున్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కు రూపం లో మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద్ బాబు అందజేశారు.

## సూర్యలంక అడవిలో ఇరువురిపై తేనెటీగల దాడి





బాపట్ల, మేజర్‌న్యూస్: తేనెటీగల దాడితో ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నా ఇద్దరు వ్యక్తులు. బాపట్ల మండలం ముత్తాయపాలెం పంచాయతీ రాంనగర్ కు చెందిన కొక్కిలిగడ్డ స్వామి( 25) సమీప బంధువు మోపిదేవి అమరేంద్రరావు (55) వృత్తి రీత్యా చాపల వేటకు వెళ్లి జీవనం సాగిస్తున్నారని సోమవారం ఉదయం వేటకు వెళ్లి వచ్చి చేపలను కాల్చుటకు పుల్లల కోసం సూర్యలంక అడవిలోకి వెళ్లి పుల్లలు సేకరిస్తున్న క్రమంలో ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేశాయని పరిగెత్తుకుంటూ వచ్చి గ్రామస్తులకు తెలపగా హుటాహుటిగా బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ భరత్ ఇరువురిని పరీక్షించి చికిత్స ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడారు తేనెటీగల దాడిలో ప్రాణాపాయం ఉండదని కొన్ని ప్రదేశాల్లో అవి కుడితేనే ప్రమాదమని చెప్పారు. శరీరమంతా పరిశీలించి ఇంజక్షన్లు, టాబ్లెట్లు ద్వారా తగ్గించవచ్చునని తెలిపారు. మూడు నాలుగు రోజులు వరకు వాపు ఉంటుందని తెలియజేశారు.

## తల్లికి వందనం అందాలంటే 90 శాతం హాజరు తప్పనిసరి



అద్దంకి, మేజర్‌న్యూస్: తల్లికి వందనం అందాలంటే 90 శాతం హాజరు తప్పనిసరిగా ఉండాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎం.పురుషోత్తం అన్నారు. అద్దంకి పట్టణంలోని బాలికల, బాలుర, తిమ్మాయపాలెం ఉన్నత పాఠశాలల్ని ఆయన సోమవారం తనిఖీ చేశారు.విద్యార్థుల హాజరు శాతం,రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుసగా 30 రోజుల కంటే ఎక్కువ గైర్హాజరు ఉంటే ఆ పేరు తొలగించేందుకు వీలుంటుందన్నారు. ప్రభుత్వ పథకాలు ఆయా విద్యార్థులకు అందించే అవకాశం లేదనే విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులతో తరగతి ఉపాధ్యాయులు మాట్లాడాలని, పాఠశాలల్లో హాజరు శాతం పెంచాలని సూచించారు. తిమ్మాయ పాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధి పనుల బిల్లుల గురించి ప్రధానోపాధ్యాయులు పి.గంగాధర్ పలు అంశాలను డిఈఓ దృష్టికి తీసుకొచ్చారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో చీరాల డిప్యూటీ డిఈఓ ఏ.శ్రీనివాసరావు, ఎంఈఓ లు డి. గంగాధర్, బి.సుధాకర్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు తెదేపా నేతల ఆర్థిక సాయం



నిజాంపట్నం, మేజర్‌న్యూస: షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంటికి నిప్పు అంటుకొని పక్కనే ఉన్న మరో రెండు ఇల్లు మొత్తం మూడుపూరి ఇల్లు కాలి బూడిదైన సంఘటన ఆదివారం అర్ధరాత్రి నిజాంపట్నం హార్బర్ లో జరిగింది. రెవిన్యూ అధికారులు మరియు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం నిజాంపట్నం హార్బర్ కి చెందిన పెదకాపు నాగమణి, సింగోతు మస్తాన్ రావు, నాయుడు మధుసూదన రావులు హార్బర్ లో గత కొన్ని సంవత్సరాల నుండి కుటుంబ సభ్యులతో చేపల వేట చేస్తూ జీవిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి ఇంట్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లో మంటలు చెలరేగి పక్కనే ఉన్న మరో రెండు గృహాలకు నిప్పంటుకొని మూడు గృహాలు పూర్తిగా కాలిపోయాయి ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ కూడా పేలడంతో ఆ ప్రాంత వాసులు భయందోలనకు గురయ్యారు. మూడు గృహాల కుటుంబ సభ్యులు కట్టుబట్టలతో బయటకు పరుగలు తీశారు. సింగోతు మస్తాన్ రావు కి చెందిన 8 సవర్ల బంగారం మరియు 24 వేల నగదు ఇంట్లోనే కాలి బూడిదయ్యాయి ఫైబర్ బోటు అసోసియేషన్ అధ్యక్షుడు నాయుడు గోపి కాలిన గృహంలో ఒక గది తన వర్కర్ల కోసం అద్దెకు తీసుకుని అందులో 70 వేల రూపాయలు కలిగిన బోటు ఇంజన్ , ఖరీదైన వలలు కాలిపోయాయి. మొత్తం ఐదు లక్షలకు పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్టు అంచనా వేశారు. విషయం తెలుసుకున్న జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, తాసిల్దార్ షాకీర్ పాషా సోమవారం సంగట స్థలాన్ని పరిశీలించి జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు మీకు అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మరియు శివప్రసాద్ ఆదేశాల మేరకు, నర్రా సుబ్బయ్య, బొమ్మిడి రామకృష్ణ, తాసిల్దార్ షాకీర్ పాషా వేరు వేరుగా ఆర్థిక సహాయం, మరియు బియ్యం పంచదార కందిపప్పును బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాయుడు గోపి, నరసింహమూర్తి నాయుడు, లంకీ మీరయ్య, కన్నా మీరయ్య, పీతా సాయిబాబు, కేసన మోహన్ రావు, ఇమ్రాన్ ఖాన్, ఖాదర్ బాబు, నాగరాజు సిద్ధాంతి, ఆర్ ఐ అన్యు శ్రీ, వీఆర్వో స్వాతి పాల్గొన్నారు.

## శివాజీ మృతి పార్టీకి తీరనిలోటు: ఎమ్మెల్యే ఆనందబాబు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యులు,భట్టిప్రోలు సాగునీటి వినియో గదారుల సంఘం డైరెక్టర్ సొంతి శివాజీ అకాల మృతి పార్టీకి తీరని లోటని మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.ఇటీవల గుండెపోటుతో అకాల మృతి చెందిన సొంతి శివాజీ కుటుంబ సభ్యులను సోమవారం ఆనందబాబు భట్టిప్రోలు వచ్చి వారిని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చురుగ్గా పనిచేస్తూ పార్టీ అభివృద్ధి కృషి చేసి,ఇటీవల కాలంలో సాగునీటి సంఘం డైరెక్టర్ గా ఎన్నికైన శివాజీ మృదుస్వభావి అని,ఆనందబాబు అన్నారు.ఆయన చిత్రపటానికి పూలు జల్లి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను ప్రతి ఒక్కరిని పరామర్శించారు. ఆనందబాబు వెంట రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,భట్టిప్రోలు సాగునీటి సంఘం వైస్ చైర్మెన్ డొక్కు శ్రీనివాసరావు,డైరెక్టర్ లు కుంచె వెంకటేశ్వరరావు,ఆదిన బసవపున్నయ్య,యార్లగడ్డ పాండు రంగారావు,గ్రామ పార్టీ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వరరావు,ఉక్కడాల ఆనంద్,కొలుసు పోతురాజు, ఇంతియాజ్, టి బాలాజీ,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేలో ఉద్యోగమని మోసగించి వివాహం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పర్చూరు మం డలం నూతలపాడు గ్రామానికి చెందిన కాకర్లమూడి అనుష చెరుకూరి గ్రామానికి చెందిన యడ్లూరి శామ్యూల్ కు 2023 జూలై లో వివాహం జరిగిందని. అనూష తండ్రి వీరయ్య వ్యవసాయ కూలీగా పనులు చేసుకుంటూ కూతురి భవిష్యత్తు కోసం ఎం కామ్ వరకు చదివించారని ఈ క్రమం లో శామ్యూల్ రైల్వేలో ఉద్యోగం చేస్తున్నాడని మాయ మాటలు చెప్పి హడావిడిగా విచారణ చేసుకునే సమయం కూడా లేకుండా వివాహం చేశారని లాంచనాల కింద 110 గ్రాముల బంగారం ఎనిమిది లక్షల డబ్బులు మొట్ట చెప్పా రని తెలిపింది. సదరు భర్త సామ్యూల్ ఉద్యోగానికి వెళ్ల కుండా ఇంటి వద్ద ఉండటంతో అను మానం వచ్చి అడిగినందుకు దుర్భా షలా డాడని కొంతకాలం గడిచినాక మరల నిలదీసినందుకు శామ్యూల్ మేనమామ పట్రా క్రిస్టోఫర్ మాట్లాడాలని పిలిచి ఉద్యోగం చేయకపోతే కాపు రం చేయవా అంటూ నోటికొచ్చినట్లు బూతులు తిట్టి దౌర్జ న్యం చేశారని ఈ విషయంపై పర్చూరు ఎస్సై కు ఫిర్యాదు చేయగా చర్యలు తీసుకోలేదని బాపట్ల జిల్లా ఎస్పీ కార్యాల యంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చి నా భర్త ఆయన మేనమామ నుండి ప్రాణహాని పొంచి ఉందని అర్జీ ద్వారా విన్నవించుకుంది.

## తహసీల్దార్ శ్రీచరణ్‌ను అభినందించిన ఐక్యవేదిక



అద్దంకి, మేజర్‌న్యూస్: రిపబ్లిక్ డే సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టర్ నుండి ఉత్తమ పురస్కారం అందుకున్న అద్దంకి తహసిల్దార్ శ్రీ చరణ్ ను ఏపీ ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక కమిటీ సభ్యులు కలిసి శాలువాతో సన్మానించి అభినందించారు. అద్దంకిలో పనిచేసే అధికారులు ఉత్తమ పురస్కారాలు అందుకోవటం ప్రజలకు గర్వకారణమని అదేవిధంగా ప్రజలకు మంచి సేవలు అందించాలని అలా అందించి భవిష్యత్తులో ఇంకా మంచి పురస్కారాలు అందుకోవాలని ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు అన్నారు. కార్యక్రమంలో ఐక్యవేదిక ట్రెజరర్ చెన్నుపల్లి నాగేశ్వరరావు, ఏపీ పి టి డి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా కాంతారావు, ఐక్యవేదిక జాయింట్ సెక్రెటరీ బీఎస్పీ అద్దంకి నియోజకవర్గం కన్వీనర్ మంద జోసెఫ్, ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, ఐక్యవేదిక సభ్యులు మదర్సా ప్రిన్సిపల్ సయ్యద్ హుస్సేన్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## యూపీఎస్‌తో ఉద్యోగులకు భద్రత లేదు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం 2025 ఏప్రిల్ 1 నుండి అమలు చేయనున్న యూనిఫైడ్ పెన్షన్ పథకం, విధానం(యూపీఎస్)వల్ల ఉద్యోగులకు జీవన భద్రత లేదని ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం జిల్లా అధ్యక్షుడు గుర్రం మురళీమోహన్ అన్నారు.నచ్చిన పథకాల్లో పొదుపు చేసుకునే స్వేచ్ఛ లేకపోవడం,పదవీ విరమణ సమయంలో దాచుకున్న మొత్తాల చెల్లింపులపై స్పష్టత లేకపోవడం ప్రధాన లోపమని పేర్కొ న్నారు. కుటుంబ పింఛను,సాధారణ పించన్ కు పీఆర్సీ వర్తింపజేస్తామని తెలిపారని,దీంతో మూల పించను జీవిత కాలంలో మార్పు ఉండదన్నారు. ఫలితంగా జీవన భద్రతకు ఆటంకం కలగక తప్పదన్నారు.పాత పెన్షన్ విధానంలో ఉద్యోగులు దాచుకున్న 100శాతం తిరిగి ఇస్తారని కానీ ఈ.యు పీ స్ పథకంలో మొత్తం సొమ్మును ప్రభుత్వం తీసుకోవడం దారుణమన్నారు.ఓపీఎస్,సీపీఎస్, జీపీఎస్,యూపీఎస్ కు ప్రత్యామ్నాయంగా కాంట్రిబ్యూషన్ లేని సేఫ్ పెన్షన్ స్కీం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## అధికారులతో ఎమ్మెల్యే ఆనందబాబు సమీక్ష



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం విడుదల చేసిని నిధులను ప్రజల అవసరాలను గుర్తెరిగి అందుకు అనుగుణంగా పనులను చేపట్టాలని మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.సోమవారం గుంటూరు లోని ఆయన క్యాంపు కార్యాలయం లో వేమూరు నియోజకవర్గం పరిధిలోని మండలాలకు మంజూరైన ఎన్ఆర్ఈజీఎస్ పనులు,గోకులం షెడ్స్ వర్క్స గురించి ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు.డ్వామా ఏ డి(డియల్ డి వో),భట్టిప్రోలు, కొల్లూరు,వేమూరు, అమృతలూరు,చుండూరు మండలాల ఏపీవో లతో సమీక్ష నిర్వహించి, నిర్వహించనున్న పనులపై ఆనందబాబు వారికి పలు సూచనలు చేశారు.

## ఉత్తమ సేవా ప్రశంసాపత్రం అందుకున్న కోట రాము



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆదివారం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఇంటెలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ కోట రాము జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చేతుల మీదగా ఉత్తమ సేవ ప్రశంసా పత్రం తీసుకోవడం జరిగింది.

## ఉత్తమ డాక్టర్ నాంచారయ్యకు ఘన సన్మానం



రేపల్లే, మేజర్‌న్యూస్: వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి అక్కడే ఉండి ఎటువంటి పశు ప్రాణ నష్టం జరగకుండా చూసుకోవడమే కాకుండా పచ్చి గడ్డి కొరత వున్నా నేపథ్యంలో పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ బెల్లంకొండ నాంచారయ్య ఉత్తమ వైద్యులు గా గణతంత్ర దినోత్సవం పరిష్కరించుకొని జిల్లా కలెక్టర్ వెంకట మురళి చేతుల మీదగా అవార్డు అందుకున్నారు. సోమవారం వెటర్నరీ సిబ్బంది డాక్టర్ ను ఘనంగా సన్మానించారు. వారు తన స్వంత ఖర్చులతో 14 ట్రాక్టర్ల వరిగడ్డి ని వరద ప్రభావిత ప్రాంతాల్లో వున్నా పాడి రైతులకు అందించా రు. ఉత్తమ సహాయ సంచాలకులు అవార్డు అందుకున్న సందర్భంగా రేపల్లే మండల పశువైద్యాధికారి డాక్టర్. ప్రవీణ్ కుమార్, బొబ్బర్లంక పశువైద్యాధికారి డాక్టర్ మీనాక్షి దేవి, రేపల్లె మండల పశువైద్య సిబ్బంది అందరూ కలిసి సహాయ సం చాలకులు వారిని పుష్ప గుచ్చం ఇచ్చి అభినందించి శాలువా తో సత్కరించారు.







# గ్రామాలభివృద్ధికి ప్రాధాన్యత

**మొదటి పేజీ తరువాయి** ప్రత్యేక దృష్టి పెట్టినట్లు మంత్రి చెప్పారు. ఎంపిడివో ప్రభాకరశర్మ, తహసీల్దార్ ఉషా, పంచాయతీరాజ్ డి.ఈ. శ్రీధర్‌రెడ్డి, ఏ.ఈ. తిరుపాలయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం కంచర్లవారిపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్‌ను మంత్రి, ఎమ్మెల్యే సందర్శించారు. 'విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. కచ్చితంగా మెనూ పాటించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ ప్రాంగణంలో పిఎంశ్రీ పథకం కింద రూ.64.70 లక్షల విలువైన అదనపు తరగతుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆట మైదానంలో పనుల కోసం రూ.5 లక్షలను కేటాయిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీని సందర్శించారు. పిఎం ఉష పథకం కింద నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ నిర్మాణం, ప్రస్తుత భవనాలకు మరమ్మతులు, పరికరాలు, మౌలిక సదుపాయాలకు సుమారు రూ.5 కోట్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి, యువతకు, ఉద్యోగ కల్పనకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. కనిగిరి ప్రాంతంలో రిలయన్సు కంపెనీ ద్వారా పునరుద్ధరణ ఇంధనం కోసం నాలుగు వేల ఎకరాల్లో ప్లాంటు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కనిగిరి ప్రాంతంలో ఐఐటి ఏర్పాటు పై ప్రభుత్వం శుభవార్త చెప్పే అవకాశం ఉందన్నారు.కార్యక్రమంలో ఏ.పి.ఈ.డబ్ల్యూ. ఐ.డి.సి. ఈ.ఈ. పి.భాస్కర బాబు, డి.ఈ.ఈ. జగన్ మోహన్‌రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పశువులు జీవాల సంరక్షణకు పశువైద్య శిబిరాలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పశువులు జీవాల సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రామాల్లో పశుఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్ అన్నారు. సోమవారం మండలంలోని పెదరాజుపాలెం పంచాయతీలో పశుఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలో గొర్రెలు, మేకలు, పశువులను పరిశీలించి అవసరమైన వాటికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం సర్పంచ్ పందిళ్ళ నాగమణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పశుసంవర్ధకశాఖ పథకాల అవగాహన కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం పాడి,పశురైతుల ఆర్థిక సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుని అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు అదేవిధంగా గొర్రెలు మేకల పెంపకదారులకు విక్రయాలకు అందుబాటులో ఉండేలా కనిగిరి సమీపంలో గొర్రెల మార్కెట్ యార్డు ప్రారంభించినట్లు ప్రతి బుధవారం మార్కెట్ ఉంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షేక్ మునీర్, సర్పంచ్ పందిళ్ళ నాగమణి, మండల టిడిపి సీనియర్ నాయకులు అట్లూరి రామకృష్ణంరాజు, దనేంకుల మాలకొండయ్య, దర్శి ఆది నారాయణ, డి.నాగరాజు, రమణయ్య, కొండూరు రామరాజు, గ్రామస్థులు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్.మద్దాళికి సత్కారం

చీమకుర్తి, మేజరన్యూస్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చీమకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో డాక్టర్. మద్దాళి మాధవరావును ఎంపీడీఓ కె. రాఘవేంద్ర, జడ్పీటీసీ వేమ శ్రీనివాసరావు లు ఘనంగా సత్కరించారు. చీమకుర్తి లో కళారంగం మరియు సేవా రంగంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఢిల్లీ, చెన్నై, కర్ణాటక, తెలంగాణ తదితర రాష్ట్రాలలో తదితర రాష్ట్రాలలో 7 సార్లు గౌరవ డాక్టరేట్లు పొందిన డాక్టర్. మద్దాళి మాధవరావు ను అంతేకాకుండా చీమకుర్తి పట్టణంలో పోలీస్ స్టేషన్ వద్ద ఘంటసాల విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఘంటసాల విగ్రహం పక్కనే గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం దాతల సహకారంతో ఏర్పాటు చేయటం పట్ల అభినందనలు తెలియజేస్తూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు లు రామబ్రహ్మం, రమణ, ఉపాధి హామీ పథకం రాఘవ, అశోక్, చల్ల శ్రీనివాసరావు, గాలి సుబ్రహ్మణ్యం, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులకు బంగారు బాల్యాన్ని ఇద్దాం



**మొదటి పేజీ తరువాయి** స్క్రీనింగ్ జరుగుతుందని తెలిపారు. స్క్రీనింగ్ అనంతరం వారికి అవసరమైన చికిత్స అపోలో యాజమాన్యం అందిస్తారని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి గ్రామాల్లో వైద్య సిబ్బంది మీ పిల్లల సమస్యలు తెలియచేస్తే వారు స్క్రీనింగ్ కోసం పంపిస్తారని తెలిపారు. స్క్రీనింగ్, చికిత్స కోసం వచ్చే వారికి ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. బంగారు బాల్యంలో భాగంగా ఈ స్క్రీనింగ్‌కి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. ఈ విషయాన్ని గమనించి ప్రజలు ముందుకు రావాలని ఎంత ఖర్చు అయినా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. బంగారు బాల్యం ప్రోగ్రామ్స్ ద్వారా చిన్న పిల్లలకు పుట్టుకతో వచ్చే లోపాలు, ఎదుగుదలలో లోపం లాంటి 32 రకాల వ్యాధులు లేదా రుగ్మతులు వాటికి ఉచితంగా స్క్రీనింగ్ చేసి ఎంత ఖర్చు అయినా చికిత్స చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారిలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, డిఐసి నోడల్ అధికారి డాక్టర్ భగీరధి, జిజిహెచ్ ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్.కిరణ్ కుమార్, సిఎస్ఆర్ఎంవో డాక్టర్ మాధవీలత, అపోలో హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ అరుణ్ విజయ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రీతమ్, పీడియాట్రిషన్ డాక్టర్ చంద్ర శేఖర్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రిన్సిపాల్‌గా కె.ఆరోనుబాబు



కురిచేడులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపాల్ కె.ఆరోనుబాబు ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డును కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చేతులమీదుగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు అభినందన సభ ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు

## గ్రామాభివృద్ధిలో సాగునీటి, సహకార సంఘాలు కీలకం

**మొదటి పేజీ తరువాయి** నాగులపాడు రోడ్డులోని కామేపల్లి కళ్యాణ మండపంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ రెండు నియజకవర్గాల్లోని 51 మంది నీటి సంఘాల అధ్యక్షులు, నలుగురు నీటిపంపిణీ సంస్థ అధ్యక్షులతో కలిపి తొలిసారిగా చేపట్టిన సమావేశంలో ఒకరినొకరు పరిచయం చేసుకోవడం, సమస్యలు తెలసుకోవటం ద్వారా పరిష్కారం సులభమవుతుందన్నారు. ఐదేళ్ల పాటు కాలువలు బాగోగుల సంగతే మరిచిన గత పాలకులు సాగునీటి వ్యవహారాన్ని భ్రష్టు పట్టించారన్నారు. ప్రతి ఎకరానికి సాగునీరు అందేలా సమిష్టిగా కృషి చేద్దామన్నారు. రానున్న రోజుల్లో సహకార సంఘాల ఎన్నికలు రాబోతున్నట్లు తెలిపారు. సాగునీటి సంఘాల మాదిరిగా సహకార సంఘాల్లోనూ చురుకైన వారిని నియమించుకుని గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. సాగునీటి సంఘాలు, నీటిపంపిణీ సంస్థలు వాట్సాప్ గ్రూపుల్ని తయారు చేసుకోవాలని అన్నారు. గ్రూపుల ద్వారా సమస్యలు గుర్తింపు, పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు తెలియజేసుకోవాలన్నారు. దీనివలన సమాచారం మరింత వేగంగా, కచ్చితంగా అందరికీ తెలిసే వీలుకలుగుతుందన్నారు. అన్నిరకాల పదవుల్లో కూటమి సానుభూతిపరులే ఉన్నారని, దీనివలన ప్రజలకు మరింత మేలు చేసే అవకాశం మనకు దక్కినట్లు భావించాలన్నారు. సాగునీటి విషయాలను ఎప్పటికపుడు రైతులకు తెలియజేయడం ద్వారా చైతన్యవంతుల్ని చేయాలన్నారు. ముఖ్యమంత్రి సూచించిన విధంగా పంటలు పూర్తయ్యి ఇంటికి చేరిన సమయంలో కాలువల మరమ్మతులు జరిపించి పూర్తి చేయాలన్నారు. కాలువలపై షట్టర్లు, సోలార్ ప్లేట్లు, విద్యుత్తు నియంత్రికల దొంగతనాల పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించాలని సిఐ ఏ.సుబ్బరాజుకు సూచించారు. కార్యక్రమంలో అద్దంకి, జే.పంగులూరు, సంతమాగులూరు, కొమ్మాలపాడు నీటి పంపిణీ సంస్థల చైర్మన్లు బండారుపల్లి శ్రీనివాసరావు, కుక్కపల్లి ఆంజనేయులు, కామన శ్రీనివాసరావు, కంచేటి యల్లమంద తోపాటుఎన్నెస్పీ ఎస్ఈ డి. వరలక్ష్మి, ఈఈ ఎం.రామకృష్ణ, డీఈఈలు రామకృష్ణ, లక్ష్మీ నారాయణ, స్వామి, ఏఈలు పాల్గొన్నారు.

## విద్యార్థినుల చదువుకు మరింత ప్రోత్సాహం




**మొదటి పేజీ తరువాయి** మంత్రి గొట్టిపాటి రవికుమార్ మరో 20 రోజుల్లో 6, 7 తరగతుల విద్యార్థినులకు సైకిళ్లను అందజేస్తామని హామీ ఇచ్చారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల బాలికలకు సుమారు 10 వేల సైకిళ్లు అవసరమని, రోటరీ క్లబ్ నెదర్లాండ్స్ వారి సహాయం, దాతల సహకారంతో పాటు సొంత నిధులతో నియోజకవర్గ బాలికలందరికీ సైకిళ్లను సమకూర్చుతామని ఆయన హామీ ఇచ్చారు. అదే విధంగా అద్దంకి ప్రభుత్వ పాఠశాలలో మరో ఐదు తరగతి గదులు కావాలని పాఠశాల యాజమాన్యం కోరారని విద్యార్థులకు ఇబ్బంది లేకుండా తరగతుల నిర్వహణకు మరో ఐదు గదులను త్వరలోనే అందుబాటులోకి తెస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసిస్ట్ డైరెక్టర్ జాస్తి రంగారావు, రోటరీ క్లబ్ నెదర్లాండ్స్ ప్రతినిధులు లియో జ్యాగ్ మేకర్, కీస్ వాన్డెన్ బెర్గ్, కోన్ వెస్సర్‌తో పాటు జిల్లా విద్యాశాఖాధికారి పురుషోత్తం, వివిధ శాఖల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డిపివో తీరుతో పంచాయితీ వ్యవస్థకు అవమానం : వీరభద్రాచారి



ఒంగోలు, మేజర్‌న్యూస్: 26న జరిగిన గణంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డులను అధికారులే ప్రకటించుకొని పంచుకున్నారని, గ్రామస్థాయి ప్రజా ప్రతి నిధులను, కార్యదర్శులను, శానిటేషన్ కార్మికులను విస్మరించడం అధికారుల స్వార్థ పూరిత భాధ్యతా రాహిత్యమునకు నిదర్శనమని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, పర్యావరణ పరిరక్షణ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ జి.వీరభద్రా చారి విమర్శించారు. సోమవారం సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రతియేటా ఆగష్టు15 స్వాతంత్ర్య దినోత్సవంలో కూడా అవార్డుల పందేరంలో అధికారులే ముందుంటున్నారని అన్నారు. ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పంచాయితీ అధికారి తీరుతో పంచాయితీ వ్యవస్థకు తీవ్ర అవమానం జరిగిందన్నారు. ఏడు వందలపైగా ఉన్న గ్రామాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందున్న సర్పంచులు, కార్యదర్శులు అవార్డుల్లో లేరని అన్నారు. ఈ అవార్డుల పంపిణీలో తీసుకున్న మార్గదర్శకాలను ప్రజలకు బహిర్గతం చేయాలని వీరభద్రా చారి డిమాండ్ చేశారు.

# రాష్ట్ర ప్రజలను చైతన్యవంతం చేసిన యువగళం



అద్దంకి, మేజర్‌న్యూస్: నిరాశ నిస్పృహలతో కొట్టు మిట్టాడుతున్న రాష్ట్ర ప్రజలను యువగళంతో చైతన్య వంతం చేసి వైసీపీ అరాచక పాలనపై సమర శంఖం పూరించిన నారా లోకేష్ పాదయాత్రకు రెండేళ్లు పూర్త యిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. పాదయాత్ర ప్రారంభమై రెండేళ్లు పూర్తయి న సందర్భంగా కామేపల్లి కళ్యాణ మండపం నందు అద్దంకి నియోజకవర్గ ఐటీడీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికు మార్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 2023 జనవరి 27న ప్రారంభమైన నారా లోకేష్ చేపట్టిన చారిత్రాత్మక యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో విప్లవాత్మక మార్పుకు నాంది పలికింది. 226 రోజుల్లో 3,132 కిలోమీటర్ల మేర సాగిన ఈ యాత్ర 2,097 గ్రామాల్లో ప్రజలను నేరుగా కలిసింది. యాత్ర లో భాగంగా 70 బహిరంగ సభలు, 155 ముఖాముఖి సమావేశాలు నిర్వహించడంతో పాటు ప్రజలు మరియు కార్యకర్తల సమస్యలను నేరుగా విన్నారు. యువగళం పాదయాత్ర మొత్తం 97 నియోజకవర్గాల్లో కొనసాగగా, 90 నియోజక వర్గాల్లో టీడీపీ అఖండ మెజారిటీ సాధిం చింది. యువత, మహిళలు, రైతులు, మైనారిటీల సమస్యలు, ఆశయాలు ప్రతిబింబించాయి.అనేక అడ్డం కులు, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ నారా లోకేష్ ఉక్కు సంకల్పంతో ముందుకు సాగారు. రాయ లసీమ రాతను మార్చిన ఈ పాదయాత్ర టీడీపీ విజయా నికి కీలకంగా నిలిచింది. తాను ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రజాప్రభుత్వం పని చేస్తోందని నేతలు స్పష్టం చేశారు. యువగళం పాదయాత్ర టీడీపీ రాజకీ య ప్రస్థానంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించు కుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అద్దంకి నియో జకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా, కాకాని అశోక్, వడ్డవల్లి పూర్ణచంద్రరావు, చుండూరి మురళీ, విక్రమ్, మీరావలి, శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఏడు నెలల్లో రూ.23 కోట్లతో రోడ్లు అభివృద్ధి



కనిగిరి, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలనలో కనిగిరి నియోజకవర్గంలో 7 నెలల్లో 23 కోట్లతో రహదారుల నిర్మాణం జరిగిందని రాష్ట్ర సాంఘీ క సంక్షేమ శాఖా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం కంచర్లవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విలేఖర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీసీపల్లిలో సుమారు 2 కోట్ల రోడ్లు ప్రారంభించినట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 10 కోట్లు రోడ్లు పనులు జరిగినట్లు చెప్పారు .అభివృద్ధి కోసం ప్రతి నిత్యం కష్టపడే వ్యక్తి ఉగ్రనరసిం హారెడ్డి అన్నారు. యువగళం పూర్తి అయి 2 ఏళ్ళు అయి ందని ప్రజల కష్టాలు చూసి వారి సమస్యలు స్వయంగా తెలుసుకుని వాటి పరిష్కార దిశగా అడుగులు వేస్తున్న ట్లు తెలిపారు. దావోస్ పర్యటనతో ఎన్నో పరిశ్రమలు తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతి కుటుంబం కూడా సాధికారత సాధించాలి అనేది సీఎం చంద్రబాబు లక్ష్యం అని చెప్పారు. నవంబర్ 2 స్థానంలో ఉన్న విజయసా యిరెడ్డి అన్నీ తానై ఉన్న అతను రాజీనామా చేసాడంటే ఆ పార్టీ మీద నమ్మకం ఎంత ఉందో దీన్ని బట్టి తెలుస్తోందన్నారు. టిడ్కో ఇళ్లు కూడా త్వరలో కూటమి ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రాక్షస పాలన నుండి విముక్తి కల్పించడానికి యువగళం పాదయాత్ర ద్వారా మంత్రి లోకేష్ పార్టీని అధికారంలోకి తీసుకరావడం జరిగిందన్నారు .భవిష్యత్ లో పెట్టుబడులు పెట్టండి అంటూ దావోస్ పర్యటన విజయవంతం కావడం హర్షణీయమన్నారు .ట్రిపుల్ ఐటీ రాబోయే కాలంలో ఇక్కడ ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. టెక్నికల్ సమస్య వల్ల బయో గ్యాస్ నిలిచిందని అవన్నీ క్లియర్ చేసి త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. ఈ సమావే శంలో టీడీపి నాయకులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, తమ్మనేని వెంకటరెడ్డి, షేక్ ఫిరోజ్, యారవ శ్రీనివాసు లు, యడవల్లి శ్రీనివాసులు రెడ్డి తదితరులు ఉన్నారు.

# మా భూమి ఆక్రమించి మాపైనే బెదిరింపులు



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మా భూమిని ఆక్రమించి మా మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని బెదిరిస్తూ దాడి చేసి కొట్టడమే కాకుండా చంపుతామని బెదిరిస్తున్నారని చీరాల మండలం ఈపురుపాలెం గ్రామానికి చెందిన పరిశా మురళీ ప్రసాద్, పరిశా రాధ దంపతులు సోమవారం కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పీలకు మొరపెట్టుకున్నారు. మా మేనమామ వద్ద కొనుగోలు చేసిన వ్యవసాయ భూమి ఈపురుపాలెం రెవిన్యూ గ్రామ సర్వేనెంబర్ 186/4 నందలి య.01.00 వ్యవసాయ భూమిని 1997లో అగ్రిమెంట్ ద్వారా కొనుగోలు చేసిన వ్యవసాయ భూమి పరిసరాల నుండి వాడరేవు - పిడుగురాళ్ల జాతీయ రహదారి నిర్మాణం పనులు ప్రారంభమైన నేపథ్యంలో ఇక్కడ భూములు ధరలు మూడు రెట్లు పెరిగడంతో మాజీ కౌన్సిలర్లు శీలం శ్యామ్, పంచుమర్తి సాయిబాబ మా మేనమామ చంద్రశేఖర్ వద్ద కొనుగోలు చేసిన వేరే భూమికి సంబంధించిన డాక్యుమెంట్స్ ని అడ్డుపెట్టుకున దౌర్జన్యంగా ఆక్రమించి దాడి చేసి గాయపరిచారని బాధితుడు మురళీ ప్రసాద్ ఫిర్యాదులో పేర్కొన్నారు.మా భూమి ఆక్రమించి అక్రమంగా షెడ్లు నిర్మాణం చేపట్టి భూమి చుట్టూ ఇనుప కంచలు ఏర్పాటు చేసి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడుతున్నామని మమ్మల్ని మానసికంగా వేధింపులకు గురి చేసిన పరిస్థితులలో నా భర్త మురళీ ప్రసాద్‌కు హార్ట్ స్ట్రోక్ రావడం వలన బైపాస్ సర్జరీ చేయవలసి వచ్చిందనీ కలెక్టర్, ఎస్పీల దగ్గర బాధితుడు ప్రసాద్ భార్య రాధ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల గోడు విన్న కలెక్టర్ జిల్లా జె. వెంకట మురళి మిరియాలు ఫిర్యాదును తగు చర్యలు నిమిత్తం జిల్లా ఎస్పీకి సిఫార్సు చేస్తూ, బాధితులను జిల్లా ఎస్పీని కలవమని సూచించారు. అనంతరం బాధితుల సమస్యల పరిశీలించిన జిల్లా ఎస్పీ తుషార్. డూడి చీరాల డి.ఎస్.పి యం.డి మొయిన్ తో మాట్లాడి బాధితులపై దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయమని ఆదేశించినట్లు బాధితులు మీడియాకి తెలిపారు.

# నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోమవారం సాయంత్రం ఏ.పీ.ఎస్.ఆర్టీసీఆవరణలో నూతన బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తు ముల అశోక్ రెడ్డి టెంకాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి జెండా ఊపి, ఆర్టీసీ బస్సును నడిపి బస్సులను ప్రారంభి ంచారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ 1977లో గిద్దలూరు ఏపీఎస్ఆర్టీసీ డిపో ఏర్పడిందని అప్పట్లోనే జిల్లాలో గిద్దలూరు డిపో ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సోమవారం 5 నూతన ఏపీఎస్ఆర్టీసీ బస్సు లు ప్రారంభించడం జరిగింది అన్నారు సీఎం చంద్ర బాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో గిద్దలూరు ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్‌ను సుందరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులతో యూనియన్ నాయకులతో డిపో మేనేజర్‌తో కలిసి గిద్దలూరు డిపోను అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వం కేవలం ఏపీ ఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగుల సమస్యలను గాలికి వదిలేసారని, కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో వారి సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, ఆర్టీసీ డిపో మేనేజర్ బత్తుల చంద్రశేఖర్, నగర పంచాయతీ కమిషనర్ వెంకటదాసు, మండల రెవిన్యూ అధికారి ఆంజనేయరెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, పట్టణ కౌన్సిలర్లు, తెలుగుదేశం నాయకులు, ఆర్టీసీ యూనియన్ నాయకులు, ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సామాజిక భవనం ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీలో ఎస్సీల కొరకు అంబేద్కర్ సామాజిక భవనాన్ని ఏర్పాటు చేయా లని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు కొటికల బాలబాదుర్ల, ప్రధానకార్యదర్శి కోటపాటి రమణలు స్థానిక టీడీపి కార్యాలయంలో జిల్లా మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ నరసింహారెడ్డిలను కలిసి వినతి పత్రం అందజేశారు. కనిగిరి పట్టణంలో ఎస్సీలు చిన్నచిన్న ఫంక్షన్లు, పెళ్లిళ్లు చేసుకోవటానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎస్సీల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అంబేద్కర్ సామజిక భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు.

# భక్తులకు సౌకర్యాల్లో లోటు లేకుండా చూడాలి







రేపల్లే, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఆరవ పల్లి గ్రామంలో వేం చేసిన శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవ స్థానం తిరుణాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బ ంది కల గకుండా అన్ని శాఖల వారి సమన్వయంతో కృషి చేయాల ని మండల తహసిల్దార్ మోర్ల శ్రీనివాస రావు అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కార్యా లయంలో అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ తీర ప్రాంతం లో ప్రతిష్టాత్మకంగా జరుగు తున్న తిరునా ళ్లకు ఉమ్మడి గుంటూరు కృష్ణా జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వస్తారని అదేవి ధంగా పశువులను కూ డా గుడి చుట్టూ ప్రదక్షిణలు చేపి స్తారని అటుపశువులకు భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా అందరం కలిసి కృషిచేసి తిరుణాలను జయ ప్రదం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్య నిర్వ హణ అధికారి అప్పలాచా ర్యులు ఎంపీడీవో శోభారాణి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దర్గాలో నామన ప్రత్యేక ప్రార్ధనలు



బాపట్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ. బాపట్ల పట్టణం గుంటూరు రైల్వే గేటు వద్ద వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ శ్రీ హజరత్ సయ్యద్ ఖుదుద్దీన్ఃఖాభై మస్తాన్ అవులియా దర్గా 144వ ఉరుసు మహోత్సవంలో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువులకు గురువై, సద్గురువులకు చక్రవర్తియై అఖండ దివ్య తేజ స్వరూపంతో నిండిన వెలుగు శ్రీ శ్రీ శ్రీ శ్రీ హజరత్ సయ్యద్ ఖుదుద్దీన్ఃఖాభై మస్తాన్ అవులియా తన చిన్న వయస్సులో తిరుచునాపల్లి, నాగూర్ నుండి బయలుదేరి అజ్మీర్, గుల్బర్గా, హైదరాబాద్ మున్నగు ప్రదేశాలలో తపస్సు చేసి బాపట్ల గ్రామం చేరి అనేక మహిమలను చూపించి 144 సంవత్సరముల క్రితం సిద్ధిపొందినారు. బాపట్ల పట్టణం గుంటూరు గేటు వద్ద దర్గా నిర్మించబడినది. అప్పటి నుండి భక్తులకు అనేకములైన బాధలను తొలగిస్తూ మోక్షమార్గం చూపిస్తున్నారు అని రాష్ట్రంలోని అనేక ప్రాంతాల నుండి భక్తులు దర్గాను సందర్శించి ప్రార్థనలు చేసి ఒక రాత్రి నిద్ర చేస్తే మంచి జరుగుతుందని భావించి నిద్ర చేస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వచ్చిన వేలమంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మస్తాన్ బాబాను వేడుకున్నట్టు తెలియజేశారు.

# నేడు చీరాలలో ముగ్గురు మంత్రుల పర్యటన



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని జాండ్రపేట లో జరగనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలలో ముగ్గురు మంత్రులు పాల్గొననున్నారు. సందర్భంగా దేవాంగపురిలో జరిగే సభకు గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి, విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొంటారని ఎమ్మెల్యే మాలకొండయ్య తెలిపారు. ఈ సందర్భంగా దేవాంగపురి గ్రామంలో స్థానిక నాయకులతో ఎమ్మెల్యే సమీక్ష జరిపారు.

# సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సీఎం చంద్ర బాబు చేపట్టిన దావోస్ పర్యటన విజయవంతం అయిం దని సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ సోమవారం ఒక ప్రకటన ద్వా రా తెలిపారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ప్రత్యే క ఆకర్షణగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని నాడు తెలు గు ప్రజలకు మొదటిసారి ఐటిని పరిచయం చేసి తెలుగు వాడిని కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పారు. ఏఐ రంగానికి ప్రోత్సహించేం దుకు ప్రపంచ దిగ్గజాలతో భేటీ అయ్యా రని, 20 లక్షల ఉద్యో గాలు కల్పించాల ని లక్ష్యంగా ఎముకల ను కొరికే చలిని సైతం లెక్కచేయ కుండా రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం తీసుకోరటానికి దావోస్ నడివీధుల్లో సీఎం చంద్రబాబు ఐటీ మంత్రి నారా లోకేష్ పడిన శ్రమ సత్ఫలితలను ఇస్తున్నాయి అని ఎమ్మెల్యే విజయ్ కుమార్ తెలిపారు.

# లోకేష్ స్ఫూర్తితో రాజకీయల్లోకి వచ్చా




లోకేష్ పాదయాత్ర ప్రజలు గుండెచప్పుడు

ఏపి ఇమేజ్‌ను ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన చంద్రబాబు

ప్రజా ఆకాంక్షలు నెరవేర్చిన లోకేష్

యువగళానికి జేజేలు

ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మేజర్‌న్యూస్: టిడిపి జాతీయ అధికార ప్రతినిధి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో రాజకీయ లోకి వచ్చానాని, ఆయన చేపట్టిన పాద యాత్ర యువగళం, జన బలం, ప్రజా బలం అయ్యి లోకేష్ జై త్ర యాత్ర వైకాపా పతనయాత్రగా మారిందని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆంధ్ర రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి విద్యావ్యవస్థలో పెను మార్పులు తీసుకువస్తూ ఉపాధి అవకాశాల కోసం పరితపిస్తున్న ఐటీ శాఖ నారా లోకేష్ యువగళం పాదయాత్ర రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజల ఆకాంక్షల వేదికగా సాగిన యాత్రను స్వాగతిద్దాం అని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ అన్నారు. దర్శిలోని డాక్టర్ లక్ష్మినివాసం వద్ద కేక్‌కట్ చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ లోకేష్ రెండేళ్ల పాదయాత్ర ప్రజల గుండె చప్పుడుగా ఆమె అభివర్ణించారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో సాగిన పాదయాత్ర రాష్ట్ర




గతినే తిరగరాసిందని అన్నారు. యువగళం పాదయాత్ర రాష్ట్రవ్యాప్తంగా 3,132 కిలోమీటర్లు లోకేష్ జైత్రయాత్రగా సాగింది అదే వైసీపీ పతన యాత్రగా మారింది. రెండేళ్ల నాడు ప్రారంభించిన పాదయాత్ర రాష్ట్రంలో జనసంద్రంగా మారి అరాచక విధ్వంస పాలనకు శరమగీతం పాడింది జగన్ రాక్షస పాలనను పారద్రోలి ప్రజా ప్రభుత్వానికి బాటలు వేసింది ఇన్ని అడ్డంకులు, ఆటంకాలు సృష్టించిన మన లోకేష్ అన్న ధైర్యంగా అడ్డంకులను అధిగమిస్తూ ప్రజల పక్షాన పోరాడి పాదయాత్రను పూర్తి చేసి రాష్ట్ర సమస్యలను తెలుసుకొని ఆ సమస్యల పరిష్కారం దిశగా నేడు కూటమి పాలన సాగుతుందని చెప్పవచ్చు. ఆనాటి పాదయాత్రలో అంశాలనే ఎజెండాగా ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ఎజెండాగా నిరుద్యోగ యువతకు ఊపిరిగా విజనున్న నేతగా విద్యాశాఖ మంత్రిగా అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువస్తూ ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలలో గుర్తింపు తీసుకువస్తూ ఐటి పారిశ్రామిక రంగాలలో ఆంధ్ర రాష్ట్ర యువతకు ఉపాధి కల్పించే దిశగా దావోస్ పర్యటనను ముగించు కొని విజనున్న నేతగా లోకేష్ మరోసారి నిరూపించుకున్నాడని డాక్టర్ లక్ష్మి వివరించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు పుల్లల చెరువు చిన్న, టిడిపి నాయకులు దారం సుబ్బారావు, దొనకొండ, కురిచేడు మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు, పిడతల నేమిలియా, గుర్రం బాలకృష్ణ, అంబటి గోవిందరెడ్డి, సానే సుబ్బు, మారెళ్ల వెంకటేశ్వర్లు, కల్లూరి సుబ్బు, మార్తల యల్లమంద రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాడి పరిశ్రమ అభివృద్ధి చేసుకోవాలి

### డాక్టర్ బాలు నాయక్

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: రైతులందరూ దూడల, గేదెలు, ఎద్దులు, సన్న జీవాలు పెంపకంలో తగు జాగ్రత్తలు వహించాలని పెద్దారవీడు పశువైద్య అధికారి ఎం.బాలు నాయక్ రైతులకు సూచించారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం సుంకేసుల గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గేదెలకు సకాలంలో టీకాలు వేయించాలని గొర్రెలు, మేకలకు బొబ్బ టీకాలు వేయించాలన్నారు. పెయ్యదూడలను పుట్టించే వీర్యం హాస్పటలలో అందుబాటులో ఉందని దాన్ని ఉపయోగించుకోవాలన్నారు. పాడి రైతులకు సీజన్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు, అనంతరం గొర్రెలు, మేకలు లేగ దూడల కు నట్టనివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుడ్డెపోగు రమేష్, మాజీ సర్పంచ్ అనుముల ప్రసాదు, మండల టిడిపి యూత్ అధ్యక్షులు పాముల పోలురాజు, అనుమూల వెంకటేశ్వర్లు, పశు వైద్య సిబ్బంది షేక్ ఇస్మాయిల్, పి.కిరణ్, షేక్.అమీర్ బాషా, షేక్ అల్లాభక్ష్, ఎం.వీరంజి నాయక్, ఎ.తులసీరామ్ నాయక్, కె.రాజారావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## హెల్మెట్ ప్రయాణం సురక్షితం

### అవగాహన బైక్ ర్యాలీని ప్రారంభించిన జేసి గోపాలకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: హెల్మెట్ ప్రయాణం సురక్షితం, తప్పని సరిగా ప్రతీ ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ గోరంకి గోపాలకృష్ణ సూచించారు. రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రకాశం భవనం వద్ద చేపట్టిన అవగాహన బైక్ ర్యాలీని డిటిసి సుశీలతో కలిసి జేసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో ఉద్యోగులు, డీలర్స్ అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిటిసి సుశీల, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిరణ్ ప్రభాకర్, రామచంద్రరావు, భాను ప్రకాష్, ధర్మేంద్ర, ఏవో సుధాకర్, శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొని అన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు: ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా ఫిర్యాదులపై వెంటనే విచారణ చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందేలా చేయాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసంకు 76 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజలు వారి ఫిర్యాదుల గురించి జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులుకు విన్నవించుకున్నారు. ఎస్పీ ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరిత గతిన పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అందిన ఆయా ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు, చీటింగ్, జాబ్ ఫ్రాడ్, భూ వివాదాలు మరియు ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ సురేష్ బాబు, చీమకుర్తి సీఐ సుబ్బారావు, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, డిటిసి సిఐ షమీముల్లా, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన్, ప్రభాకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్జీదారుల్లో ఆనందం నింపాలి: కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాలులో నిర్వహించిన మీ కోసం' కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణతో కలసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. మొత్తం 278 అర్జీలు వచ్చాయి. వీటిని ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ద చూపాలని ఆదేశించారు. మీ కోసం కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్ లైన్‌లో వచ్చిన వినతులను చూడాలని. అలాగే వచ్చిన అర్జీలకు సరైన పరిష్కారం చూపుతూ, రీ ఓపెన్ కేసులు రాకుండా చూడాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో బి.చినఓబులేసు, డిప్యూటి కలెక్టర్లు జాన్సన్, పార్ధసారధి, విజయజ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా 'నిధి అప్‌కే నిఖత్' రెండో వార్షికోత్సవం




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ జిల్లా కార్యాలయంలో 'నిధి ఆప్‌కే నిఖత్' 2వ వార్షికోత్సవం జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్, ఒంగోలు కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిడిసిసి బ్యాంక్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వై.బిందు ప్రత్యూష అధ్యక్షత వహించి ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ చేస్తున్న ఎఎన్ఎ కార్యక్రమాన్ని ప్రశంసించారు. ఒంగోలు జిల్లా అసిస్టెంట్ లేబర్ కమీషనర్ జి.అనితా నాని కార్మికులకు సంబంధించిన విషయాల గురించి తెలియచేస్తూ ఇపిఎఫ్ఓ తీసుకొచ్చిన కొత్త కార్యక్రమాలను అభినందించారు. బిటి సతీష్ కుమార్, రీజనల్ పిఎఫ్ కమీషనర్ ఒంగోలు ఎంప్లాయిస్ లింక్డ్ ఇన్‌సెంటివ్ స్కీం గురించి వివరించి తెలియచేస్తూ యుఎఎన్ యాక్టివేట్ చేసుకోవాలని తెలిపారు. పివి సుబ్బయ్య సెక్రటరీ, పిడిసిసి బ్యాంక్ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్, ఒంగోలు, పెన్షనర్స్ సంబంధించిన సమస్యలను తొందరంగా పరిష్కరించాలని కోరారు. ప్రయాస్ స్కీం యం. వెంకట క్రిష్ణారావు పిపిఓ ఇచ్చారు. యం. సమ్మయ్య, ఎన్ఫోర్స్ ఆఫీసర్ జిల్లా నోడల్ ఆఫీసర్, ఎన్ఎఎన్ ఉద్యోగులు, యాజమాన్యం, పెన్షనర్స్ కొరకు ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ తీసుకొచ్చిన కొత్త మార్పులను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరిస్తూ అందరూ ఉద్యోగులు తమ యుఎఎన్‌కు మొబైల్ నెంబర్, బ్యాంక్ అకౌంట్‌ను వెంటనే అనుసంధానం చేయాలని కోరారు. కార్యక్రమంలో వివిధ సంస్థల యజమానులు, ఉద్యోగులు, పిడిసిసి బ్యాంక్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి

### డిపిఎం జల్లా ప్రాగ్రాం మేనేజరు వి.సుభాషిణి

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : ప్రతిరైతు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని డిపిఎం జల్లా ప్రాగ్రాం మేనేజరు వి. సుభాషిణి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఉప్పుగుండూరులో ఐటిసి ఆద్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సుభాషిణి మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ పోతే 30 సంవత్సరాలు మాత్రమే వ్యవసాయం చేయగలుగుతారన్నారు. వెనకటి తరాలు భవిష్యత్ తరాలవారికి మంచి



ఆరోగ్యాన్ని అందించాలంటే ప్రకృతి వ్యవసాయంపై శ్రద్ధచూపాలన్నారు. ప్రకృతి వ్యవసాయం పర్యవరణాన్ని రక్షించుకోవడానికి ఓక మార్గంగా పని చేస్తుందన్నారు. అనంతరం ప్రకృతివ్యవసాయానికి సంబందించి కషాయాలు తయారు చేసేవిదానం వాడుకొనే పద్ధతులు గురించి వివరించారు. రైతులు ఎదుర్కోనే సమస్యలు పరిష్కారమార్గాలు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామసిరి పిసి వి.బసవయ్య, కమ్యూనిటి ఆర్గనైజరు ఎస్.గీతా జడ్‌పి ఎన్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంపిడిఓ అవార్డు పొందిన నాసర్‌రెడ్డి



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా అధికారుల చేతుల మీదుగా ఉత్తమ ఎంపిడిఓగా అవార్డును ఎం.నాసర్ రెడ్డి అందుకున్నారు. జిల్లాలో నలుగురు ఎంపీడీఓలకు అవార్డు రాగా అందులో దోర్నాల ఎంపీ డీఓ ఎం.నాసర్ రెడ్డి ఉండడం అభినందనీయ మంటూ దోర్నాల మండల కూటమి నాయకులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల టీడీపీ అధ్యక్షులు ఏరువా మల్లికార్జున రెడ్డి, రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, తాతి రెడ్డి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు కేతి వెంకట మురళి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు, వృద్ధులు ఉపకరణ పరికరాల శిబిరం




కొండెపి, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్‌లో దివ్యాంగుల, వయోవృద్ధుల అవసరమైన ఉపకరణ పరికరాలు గుర్తింపు శిబిరం సోమవారం నిర్వహించడం జరిగినది. ఈ శిబిరానికి సుమారు 120 మందికి పైగా దివ్యాంగులు వయోవృద్ధులు వివిధ రకమైన ఉపకరణ పరికరాల అవసరార్థం శిబిరానికి హాజరైనట్టు దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం మండల జిల్లా అధికారి, మండల ప్రజా పరిషత్ అధికారి, ఐఆర్టి కోఆర్డినేట్స్, జెహెచ్ఎస్ ఆడియో లిస్ట్, మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అదేవిధంగా మంగళవారం నాడు సింగరాయకొండ జిల్లా పరిషత్ బాలుర ప్రాథమిక పాఠశాలలో ఇదే శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు తెలియజేసి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## సర్వేయర్ సురేష్‌కు అభినందనలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల సర్వేర్‌గా పనిచేస్తున్న సురేష్ ఉత్తమ సర్వేయర్‌గా ఎంపికై జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా అధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్ర అందుకోవటం అభినందనీయమని దోర్నాల మండలం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్, ఏరువ మల్లికార్జున రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బట్టు, సుధాకర్ రెడ్డి, శాలువాతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, చిట్టే శివారెడ్డి, మండల తాసిల్దార్ కన్నెర శాంతి, రెవిన్యూ సర్వేర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక కమిషనర్‌ను సత్కరించిన కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కార వేదిక మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం రెడ్ క్రాస్ సొసైటీ నందు పురపాలక సంఘ ఉద్యోగులు సభ్యత్వం తీసుకున్నందుకు మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి ని కలెక్టర్ జె వెంకట మురళి ఘనంగా సత్కరించారు. రెడ్ క్రాస్ సంస్థ వారు చేసే సామాజిక కార్యక్రమాలలో పురపాలక సంఘ ఉద్యోగులు కూడా ఒక భాగం అవుతున్నందుకు కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు.కమిషనర్ ని అభినందించిన వారిలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి నారాయణ భట్టు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఉన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం: కమిషనర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: క్రీడాకారుల్లో ఎంతో ఆత్మ విశ్వాసం ఉంటుందని, అదే వారికి స్ఫూర్తిని ఇస్తుందని ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. సాధినేని స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి, రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లాస్థాయి షటిల్ డబుల్ బ్యాడ్మింటన్ పోటీలను ఆదివారం కొప్పోలులోని కీర్తిశేషులు సాధినేని రవణమ్మ క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు. ఈ పోటీలలో ప్రకాశం, బాపట్ల, గుంటూరు, నెల్లూరు, కృష్ణా జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి కింద 15వేల రూపాయలు, ద్వితీయ బహుమతిగా 10వేల రూపాయలు అందించారు. అలాగే, తృతీయ బహుమతిగా 7వేలు, నాల్గవ స్థానం సాధించిన వారికి 5వేలు, ఐదవ స్థానం సాధించిన వారికి 4వేల రూపాయల బహుమతిని అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ముఖ్య అతిథులుగా సీపీడీసీఎల్ ఎస్.ఈ కట్టా వెంకటేశ్వర్లు, ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



ఆత్మీయ అతిథిగా ఫ్యూజన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండి డాక్టర్ శ్రీ సాదినేని సురేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు మంచి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారన్నారు. సీపీడీసీఎల్ ఎస్.ఈ కట్టా వెంకటేశ్వర్లు, ఫ్యూజన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండి డాక్టర్ సాదినేని సురేష్ బాబు, కొప్పోలు గ్రామ మాజీ సర్పంచ్ కాట్రగడ్డ రఘుపతిరావు, బొడ్డపాటి ఆదినారాయణ రెడ్డి, లాయర్ ఉయ్యూరి వెంకటేశ్వర్లు, పారా మురళీకృష్ణ, ఎం.రాజశేఖర్ రెడ్డి, బొమ్మిరెడ్డి సుమంత్, నల్లూరి అనుదీప్, హనుమా రెడ్డి తదితరులు నిర్వహించారు.

# కళాశాలలో ప్రారంభమైన ఉచిత మధ్యాహ్న భోజనం పథకం

చీరాల, మేజర్‌న్యూస్: పట్టణానికి నడిబొడ్డున ఉన్న విద్యబండగారం సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో సోమవారం ఇంటర్మీడియట్ చదివే విద్యార్థిని విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల లైబ్రేరియన్ పుల్లగూర జయశీలరావు అధ్యక్షత వహించగా కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాసాగరరావు కళాశాల ప్రిన్సిపల్ గారపాటి పుష్పరాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా సెయింట్ మార్క్స్ సెంటినరీ లూథరన్ చర్చ్ సంఘ కాపరి పిల్లి దేవదాసు విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి బైబిల్ వాక్య పఠనం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రేమ నర్సింగ్ హోమ్ అధినేత ప్రముఖ వైద్యులు డాక్టర్ ఐ.బాబు రావు మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు ఉంటారని అటువంటి వారికి చేయూతనందించడానికి తాము గత కొన్ని సంవత్సరాలుగా




ఆర్థిక సాయం అందించడం జరుగుతుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో జయశీల రావు, పుష్పరాజులు, శ్యామ్ సుధాకర్, సుదీప్తి దంపతులు (దుబాయ్ )వారి తల్లిదండ్రులైన పాల్ ప్రసాద్ విశ్రాంతమ్మల జ్ఞాపకార్థం గత పది సంవత్సరాల నుండి కొంత ఆర్థిక సహాయాన్ని అందించడం వారి సేవ దాతృత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. బి.ఆర్.సి.చీరాల ఏరియా కో ఆర్డినేటర్ వి.భగవాన్ దాస్ ,సిఐటీయూ నాయకులు ఎన్. బాబురావు, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ ఆన్స్‌లో విఎల్‌సిఐ డిజైన్‌పై వర్క్‌షాప్

వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో 27 వ తేదీ నుండి ఇ.సి.ఇ విభాగ మూడవ సంవత్సరం విద్యార్థులకు వి.ఎల్.సి.ఐ డిజైన్‌పై మూడు రోజుల వర్క్‌షాపును ప్రారంభించినట్లు కళాశాల సెక్రెటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు సంయుక్తముగా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. జగదీష్ బాబు మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీలపై అనుబంధం పెంచుకోవటం వలన ఆధునిక పరిశ్రమలలో ఉత్తమంగా రాణించవచ్చని తెలిపారు. వి.ఎల్.సి.ఐ డిజైన్‌పై మూడు రోజుల వర్క్‌షాపును కల్కి టెక్నాలజీస్,



హైదరాబాద్ వారి ఆధ్వర్యములో నిర్వహిస్తున్నట్లు ఇ.సి.ఇ విభాగాధిపతి డా.డి.రాజేంద్ర ప్రసాద్ తెలియజేశారు. ఈ వర్క్ షాపులో పాల్గొనటం విద్యార్థులకు ఎంతో ఉపయోగమని తెలిపారు. ఈ వర్క్ షాపునకు డా.డి.వి.ఎస్ సుకన్య, జె.కవితలు కోఆర్డినేటర్లుగా వ్యవహరిస్తున్నారు.

# స్విమ్మింగ్‌లో కానిస్టేబుల్ నాగబ్రహ్మారెడ్డికి నాలుగు మెడల్స్

బాపట్ల, మేజర్‌న్యూస్: పోలీస్ సిబ్బంది క్రీడలలో కూడా సత్తాచాటాలని, క్రీడలలో ప్రతిభ కనబరిచిన వారిని ప్రోత్సహిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జనవరి 27 న సోమ వారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాల యంలో బాపట్ల జిల్లా చందోలు పోలీస్ స్టేషన్



కిలోమీటర్ల దూరాన్ని 2 గంటల 2 నిమిషాలలో ఈదుకుంటూ వెళ్లి సత్తా చాటాడు. గత సంవత్సరం నవంబర్ నెలలో స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండి యా ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రంలోని ఉడిపి లో జరిగిన 4వ నేషనల్ ఓపెన్ వాటర్ ఛాంపియన్షిప్ పోటీలలో 5 కిలోమీ టర్ల దూరాన్ని 1 గంట

కానిస్టేబుల్ నాగ బ్రహ్మారెడ్డిని జిల్లా ఎస్పీ అభినందించి స్విమ్మింగ్ లో సాధించిన మెడల్స్ ను, ప్రశంసా పత్రాలు అందజేశారు. బాపట్ల జిల్లా చందోలు పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పిట్టు నాగ బ్రహ్మారెడ్డి 2025 జనవరి నెలలో గుజరాత్ రాష్ట్రంలోని పోరుబందర్ లో జాతీయ స్థాయిలో జరిగిన ఆల్ ఇండియా సీ స్విమ్మింగ్ కాంపిటీషన్ లో 2 కిలోమీటర్ల దూరాన్ని 40 నిమిషాలలో, 5

34 నిమిషాలలో ఈది సిల్వర్ మెడల్ పొందినాడు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చందోలు కానిస్టేబుల్ పిట్టు నాగ బ్రహ్మారెడ్డి స్విమ్మింగ్ పోటీలలో జాతీయ స్థాయిలో సత్తాచాటి 4 మెడల్స్ గెలిచి జిల్లా ఖ్యాతి జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగే క్రీడా పోటీలలో పాల్గొని సత్తాచాటాలని ఎస్పీ ఆకాంక్షించారు.

# పశువులు జీవాల సంరక్షణకు పశువైద్య శిబిరాలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పశువులు జీవాల సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రామాల్లో పశుఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్ అన్నారు. సోమవారం మండలంలోని పెదరాజు పాలెం పంచాయతీలో పశుఆరోగ్య శిబిరం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలో గొర్రెలు, మేకలు, పశువులను పరిశీలించి అవసరమైన వాటికి పరీక్ష లు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనం తరం సర్పంచ్ పందిళ్ళ నాగమణి అధ్యక్షతన జరిగిన సమా వేశంలో పశు సంవర్ధకశాఖ పథకాల అవగాహన కరప త్రాలు ఆవిష్కరి ంచారు. అనంతరం పలువురు మాట్లాడు తూ ప్రభు త్వం కనిగిరి సమీపంలో గొర్రెల మార్కె ట్ యార్డు ప్రారంభించినట్లు ప్రతి బుధవారం మార్కెట్ ఉంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ షేక్ మునీర్, సర్పంచ్ పందిళ్ళ నాగమణి, మండల టిడిపి సీని యర్ నాయకులు అట్లూరి రామ కృష్ణంరాజు, దనేంకుల మాలకొండయ్య, దర్శి ఆదినారాయణ, డి.నాగరాజు, రమణయ్య, కొండూరు రామరాజు, గ్రామస్తులు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి నేతలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన ఎస్‌కె బాషా (స్టూడియో పిఆర్ కాలని) కుమార్తె చాందినీ నిఖా షాదిఖానాలో జరిగిన వివాహానికి భారతీయ జనతా పార్టీ ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్, జిల్లా ఎస్‌సి మోర్చ ప్రధాన కార్యదర్శి మద్దే మల్ల పుల్లయ్య,పట్టణ జనరల్ సెక్రటరీ మునగనూరి రామకృష్ణ, శీలం రాంబాబు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఉత్తమ హెడ్‌కానిస్టేబుల్‌గా కోటేశ్వరరావు



కొండెపి, మేజర్‌న్యూస్: స్థానిక పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కోటేశ్వరరావుకి ఉత్తమ హెడ్ కానిస్టేబుల్‌గా ఎంపిక కావడంతో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావుని సోమవారం కొండపి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.సోమశేఖర్, స్థానిక ఎస్సై ప్రేమ్ కుమార్, కొండపి పోలీసు స్టేషన్ సిబ్బంది దుశ్శాలువాతో పూలమాలలతో సన్మానించారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న పద్మనాభం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ సహాయకుడు కనపర్తి పద్మనాభం ఆదివారం ఒంగోలులో జరిగిన గణ తంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారీయా, ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ చేతులమీదుగా ఉత్తమ అవార్డు ప్రశంసాపత్రం అందుకు న్నారు. ఈ సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్న పద్మనాభంను తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది, పలువురు అధి కారులు, నాయకులు అభినందనలు తెలిపారు.

## వెలుగు ఉత్తమ సీసీగా సుబ్రహ్మణ్యం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆదివారం ఒంగోలులో జరిగిన గణతంత్ర దినోత్స వం వేడుకల సందర్భంగా వెలుగు డిపార్ట్మెంట్ నందు ఉత్తమ సిసిగా మండలం లోని పనిచేస్తున్న సుబ్రహ్మ ణ్యం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారీయా, ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ చేతులమీదుగా అధికా రుల సమక్షంలో అవార్డు ప్రశం సాపత్రం అందుకు న్నారు. ఈ సందర్భం గా మండ లానికి చెందిన పలువురు అధికారులు, వెలుగు సిబ్బంది, ఉత్తమ అవార్డు అందుకున్న సుబ్రహ్మణ్యంకు అభినందనలు తెలిపారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ పద్మనాభం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ సహాయకుడు కనపర్తి పద్మనాభం ఆదివారం ఒంగోలులో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లాకలెక్టర్ ఏ.తమీమ్ అన్సారీయా, ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ చేతులమీదుగా ఉత్తమ అవార్డు ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్న పద్మనాభం ను తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది, పలువురు అధికారులు, నాయకులు అభినందనలు తెలిపారు.

## వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో నెల్లూరులో జరుగుతున్న సందర్భంగా ఫిబ్రవరి 3న ఆత్మకూరు బస్టాండ్ నుండి ప్రజా ప్రదర్శన అనంతరం విఆర్‌కాలేజీ మైదానంలో భారీ బహిరంగ సభ జరుగు తుందని ఈ సభల్లో జాతీయ నాయకులు ప్రసంగి స్తారని మండలంలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు పమిడి వెంకట్రావు, పూసపాటి వెంకట్రావు,మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు కోరారు. ఈసందర్భంగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బెజ వాడ శ్రీను, తొట్టింపూడి రామారావు, కొల్లూరి వెంకటేశ్వర్లు ఎం.నర్సింగరావు, ఎం.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తి ఉత్తమ కానిస్టేబుల్‌గా రాము



చీమకుర్తి, మేజర్‌న్యూస్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా చీమకుర్తి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న 'ఎన్ రాము'కు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ దామోదర్ చేతుల మీదగా ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కేసులు రికవరీలో ఉత్తమప్రతిభ కనబరిచినందుకు కానిస్టేబుల్ 'రాము'కు ఉత్తమ ప్రశంసాపత్రం దక్కింది. కాని స్టేబుల్ 'రాము'ను చీమకుర్తి సీఐ.,ఎం సుబ్బారావు, ఎస్సై కృష్ణయ్య, ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఈవిఎం గోదామును సందర్శించిన కలెక్టర్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా సోమవారం స్థానిక మామిడిపాలెంలోని ఈ.వి.ఎం గోదామును సందర్శించారు. నెలవారీ తనిఖీలల్లో భాగంగా గోదాము షట్టర్లకు వేసిన తాళము, సీలును ఆమె పరిశీలించారు. భద్రతాపరంగా తీసుకుం టున్న చర్యలు, రికార్డులను కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సందర్భముగా ఆమె వెంట ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి, ఇతర సిబ్బంది ఉన్నారు.

# బధిరుల పాఠశాలలో బెడ్స్ కోసం లక్ష విరాళం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక ఎస్‌కెఆర్ బదిరులఆశ్రమ పాఠశాలలో ఉదయం 10 గంటలకు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీమకుర్తి పట్టణ ప్రముఖ వైద్య నిపుణులు మరియు లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి.జవహర్ పాల్గొన్నారు. మొదటగా దాతలు అడుసుమల్లి. రంగయ్య ధర్మపత్ని నారాయణమ్మల చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు. ఎస్‌కెఆర్ బదిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల 50 బెడ్స్ కొరకు అడుసుమల్లి రంగయ్య వారి ధర్మపత్ని నారాయణమ్మ వారి యొక్క అల్లుడు కరణం వెంకటకృష్ణ వారి ధర్మపత్ని మాధవి లక్ష రూపాయలు విరాళం అందజేయడం జరిగింది.వీరు అమెరికా లోని కాలిఫోర్నియాలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నూనె. హేమ సుందరం, ఒంగోలు గెలాక్సీ అధినేత చలువాది బదరి నారాయణ, చలువాది రమేష్, సాయి స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసాద్ బివిఆర్ పూర్వ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. చివరిగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి నేతలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన ఏ.ఎస్.కె బాషా (స్టూడియో పిఆర్ కాలని)కుమార్తె చాందినీ నిఖా షాది ఖానాలో జరిగిన వివాహానికి భారతీయ జనతా పార్టీ ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్, జిల్లా ఎస్‌సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య,పట్టణ జనరల్ సెక్రటరీ మునగనూరి రామకృష్ణ, శీలం రాంబాబు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# శిశు గృహలో చిన్నారి అమెరికా దంపతులకు దత్తత

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా సమక్షంలో అమెరికాకు చెందిన దంపతుల కు ఒంగోలులోని శిశు గృహలోనిని కీర్తి పాపను సోమవారం దత్తత ఇవ్వడం జరిగింది. అమెరికాలో స్థిరపడిన ఈ దంపతులు స్వస్థలం గుజరాత్ చెందిన దంపతులు వీరు ఉద్యోగ నిమిత్తం అమెరికాలోని నార్త్ కొలరాడ రాష్ట్రంలో స్థిరపడ్డారు. నార్త్ కొలరాడ రాష్ట్రంలో స్థిరపడ్డ వీరు అర్పన్ దేశాయ్, కున్తి దేశాయ్ వీరు సీమెన్స్ కంపెనీలో ప్రాజెక్ట్ మేనేజర్, వీరి సతీమణి అకౌంట్ మేనేజర్‌గా ఉన్నత స్థానాల్లో స్థిరపడి ఉన్నారు. శిశు గృహలో ఉన్న ఈ చిన్నారి చిన్నప్పుడే తల్లిదండ్రులు వద్దని మహిళాశిశు సంక్షేమ అధికారులకు అప్పగించారు.



ఈ దత్తత కార్యక్రమంలో మహిళ శిశు సంక్షేమ శాఖాధికారిణి హేన సుజన్, జిల్లా బాలల సంరక్షణ అధికారి పి. దినేష్ కుమార్, శిశు గృహ సిబ్బంది పాల్గొన్నారు.

## అదిల్ గ్రూప్ ఆఫ్ బిజినెస్ చైర్మన్ ఖలీపాతుల్లాభాషాకు లీడర్ షిఫ్ డాక్టరేట్ అవార్డు



పొదిలి, మేజర్‌న్యూస్: ఎకనామిక్ డెవల ప్మెంట్ ఇన్వెస్ట్ నామినేషన్ ఫర్ గౌరవ డాక్టరేట్ అవార్డ్ ఇండో గ్లోబల్ లీడర్స్ ఫోరమ్ ఢిల్లీ నేతృత్వంలో పాండిచేరి లోని తెంబాగా హోటల్ లో జరిగిన కార్యక్రమం లో ఆదిల్ గ్రూప్ ఆఫ్ బిజినెస్ చైర్మన్ షేక్. ఖలీఫా తుల్లా బాషాకు లీడర్ షిప్ డాక్టరేట్ అవార్డ్ ను అందుకున్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా అవార్డును ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిబిఐ డిప్యూటీ డైరెక్టర్ వివియల్ శ్రీనివాస మూర్తి, హైకోర్ట్ జడ్జి మద్రాస్ సిద్ధార్థ్, మాజీ కేంద్ర మంత్రివర్యులు సముద్రాల వేణు గోపాల చారి, రీసెర్చ్ యూనివర్సిటీ యు యస్ ఏ డైరెక్టర్ వి ఐ సి గాఫనెయ్ ఫ్రామ్ ఆస్ట్రేలియా చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. ఒంగోలు నగరా నికి చెందిన షేక్ ఖలీఫా తుల్లా బాషా వ్యాపార రంగములో రాజకీయంగా అంచె లంచలుగా ఎదిగి అందరివాడిగా పేరు పొంది లీడర్ షిప్ డాక్టరేట్ అవార్డ్ తీసుకోవడం మా అందరికి సంతోషంగా ఉందని, మరెన్నో ఉన్నత అవార్డులు అందుకోవాలని శ్రేయోభి లాషులు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో ఆర్గనైజర్ ఇండో గ్లోబల్ లీడర్స్ చైర్మన్ హనర్ డాక్టర్ హకీమ్ పామ్, హజ్ కమిటీ గోవెర్నమెంట్ ఆఫ్ ఇండియా వైస్ చైర్మన్ మునవారీ బేగం, ఈడీ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ఆదినారాయణ తదితర అన్ని రాష్ట్ర లా ప్రముఖులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.



## ఎలక్షన్ సెల్ పోలీసు అధికారులు, సిబ్బందికి అభినందనలు: జిల్లా ఎస్పీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : 2024 సార్వత్రిక ఎన్నికల్లో పటిష్ట బందోబస్తు స్కీమ్ ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా, శాంతియుతంగా ముగిసే విధంగా సమిష్టిగా, సమన్వయంతో ఎలక్షన్ సెల్ విభాగంలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన 15 మంది పోలీసు అధికారులు, సిబ్బందిని సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించి, వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జనరల్ ఎలక్షన్ సమయంలో ప్రకాశం జిల్లాలో పకడ్బందీగా బందోబస్తు స్కీమ్‌ను అమలు చేసినందుకు జిల్లా ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్‌కి రాష్ట్ర ఎన్నికల కమీషన్ నుండి ఎక్సలెన్స్ ఇన్ కండక్టింగ్ ఎలక్షన్స్, సెక్యూరిటీ మేనేజ్మెంట్"అవార్డు అందుకోవడం అభినందనీయమైన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటి కోర్ సీఐ వి. సూర్యనారాయణ, ముండ్లమూరు ఎస్సై నాగరాజు, మహిళా పియస్ ఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# కళలు క్రమశిక్షణను నేర్పుతాయి

## దేశభక్తి గీతాల బహుమతుల ప్రధానోత్సవంలో ఇన్‌కం టాక్స్ ఆఫీసర్ స్వర్ణలత

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కళారూపాలు కళలను నేర్చుకోవటం ద్వారా క్రమశిక్షణ అలవుడుతుందని ఇన్‌కం టాక్స్ ఆఫీసర్ కె.స్వర్ణలత అన్నారు. సంస్కార భారతి ఆధ్వర్యంలో విద్యార్థులకు కలసి పాడుదాం దేశభక్తి గీతాల బహుమతి ప్రదానోత్సవ సభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర పోరాటంలో దేశభక్తి గీతాల ప్రాధాన్యత మరువలేనిద న్నారు. ఆంధ్రకేసరి విద్యా కేంద్రంలో జరిగిన కలసి పాడుదాం దేశభక్తి గీతాల పోటీల్లో బృందగీతాలాపన పోటీల్లో సుమారు 40 బృందాలు పాల్గొన్నాయి. వీరిలో నారాయణ ఈటెక్నో, జుపిటర్, ఢిల్లీ, నిర్మల హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ బృందాలుగా ఎంపిక చేసి



ఇన్‌కంటాక్స్ ఆఫీసర్ స్వర్ణలత బహుమతులు అంద జేశారు. సభకు అధ్యక్షత వహించిన ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు మాట్లాడుతూ సాహిత్యం ఆలోచింపజేస్తే సంగీతం ఆనందింపజేస్తుందన్నారు. సంస్కార భారతి జిల్లా కన్వీనర్ పత్తి రంగమన్నార్ మాట్లాడుతూ కళల ద్వారా సంస్కారవంతమైన సమాజాన్ని రూపొందించే దుకు ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవానికి, స్వాతంత్ర్య దినోత్సవానికి, హిందు దేవతల విశిష్టమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ దేశభక్తి, దైవభక్తిని పెంపొందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కోటి సూపర్‌మాల్ అధినేత కోటి సూర్యనారాయణ పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా ఐ.మురళీకృష్ణ, పద్మా సురేష్, శారద, హరిప్రియ వ్యవహరించారు.

# గణతంత్ర కవాతు ప్రదర్శనలో పేస్ విద్యార్థులకు ద్వితీయ స్థానం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రకాశం జిల్లా పోలీసు యంత్రాంగం నిర్వహించిన కవాతు ప్రదర్శనను వీక్షించడానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ ఏ.ఎస్ దామోదర్ వ్యవహరించారు. కవాతులో 7 కంటినిజెంట్స్‌లో భాగమైన 34 బెట్టాలియన్‌కు చెందిన ఎన్‌సిసి కంటినిజెంట్‌కు ద్వితీయ స్థానం పొందటం విశేషం. ఈ కావాతులో పేస్ కళాశాల విద్యార్థులు ఉండటం గమనార్హం, మొత్తం గా 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు ఈ కంటినిజెంట్ కు సీనియర్ అండర్ ఆఫీసర్ శివ నారాయణ నేతృత్వం వహించారు. రెండవ సూత్రదారిగా జూనియర్ అండర్ ఆఫీసర్ నరేష్ వ్యవహారించారు, పెరేడ్ ను వీక్షించిన ముఖ్య అతిధి గౌరవ జిల్లా మిజిస్ట్రేట్ శ్రీమతి తమీమ్ అన్సారియా, జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ ఎ.ఎస్. దామోదర్ విద్యార్థులకు జ్ఞాపికను అందజేశారు.



దీనికి గాను 34 (ఆంధ్ర) బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టిెంట్ కల్నల్ మోహన్.వి మరియు అతని బృందం అలాగే కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్. మద్దిశెట్టి శ్రీధర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జి.వి కె.మూర్తి, డీన్ ఆఫ్ అకాడెమిక్స్ డాక్టర్. సి.వి సుబ్బారావు, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్.ఆర్. వీరాంజనేయులు, విభాగాధిపతు లు మరియు అధ్యాపక బృందం కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ పృధ్వీ కృష్ణను విజేతలను అభినందించారు.

## డా. మండే హర్ష ప్రీతం దేవ్‌కుమార్‌కు ప్రశంసాపత్రం

– అభినందనలు తెలిపిన విసి మూర్తి, ఉద్యోగులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పోలీస్ పెరెడ్ గ్రౌండ్ నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ తమిం అన్సారియా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ అన్సారియా, ఎస్పీ దామోదర్ చేతుల మీదుగా పలువురికి ప్రశంసా పత్రాలను అందజేశారు. పలువురు స్వాతంత్ర్య సమరయోధులను కూడా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు ఎన్.ఎస్.ఎస కో ఆర్డినేటర్ గా పని చేస్తున్న డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్‌కు కలెక్టర్ అన్సారియా, ఎస్పీ దామోదర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ ను ఒంగోలు ఎం.పి మాగుంట శ్రీనివాసులు రెడ్డి,ఎం.పి మాగుంట కార్యాలయం అధికారులు,సిబ్బంది ఆయనకు ప్రత్యేకంగా అభినందనలు తెలియ జేశారు.

## రాజారావు సేవలకు ప్రభుత్వ గుర్తింపు ప్రశంసాపత్రం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : గుంటూరులో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలల్లో విశిష్ట సేవలు అందించిన అధికారులకు, ఉద్యోగులకు గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి చేతుల మీదుగా అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు రీజినల్ ల్యాబ్‌లో సీనియర్ అనలిస్ట్ నిర్వహిస్తూ, పల్నాడు జిల్లా ల్యాబ్‌కు డి.డి.ఓగా, విజయవాడ ల్యాబ్ ఇన్ చార్జిగా విధులు నిర్వహిస్తూ, ఏడు జిల్లాల్లో గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, బాపట్ల, నర్సరావుపేట,కృష్ణ, యన్టీఆర్ జిల్లాల పరిధిలో ఎక్కడ ఏ మున్సిపాలిటీలో పరిధిలోనైనా అవుట్ బ్రేక్స్ వచ్చినప్పుడు వెంటనే స్పందించి, శ్రమ అనుకోకుండా చొరవ తీసుకుని కలుషిత మైన ఆహర, నీటి నాణ్యత పరీక్షలు చేస్తూ, ప్రజలను అప్రమత్తం చేస్తున్న విధానాలకు, సేవలకు గుర్తుగా ప్రభుత్వ ప్రోత్సాహము ప్రభుత్వం నుంచి ప్రశంసా పత్రం అందుకోవటం వినుకొండ రాజారావు సేవలకు గుర్తింపు లభించింది.

## భాష్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: భాష్యం విద్యాసంస్థల్లో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకున్న పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు పలు సాంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బ్రాంచ్ ఫాలో అప్ ఇన్చార్జి ఆజాద్ బాషా స్వతంత్ర దినోత్సవ యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి పిల్లలు దేశం పట్ల ప్రేమతో ఒకరిపట్ల ఒకళ్ళు సఖ్యతతో మెలగాలని, సమాజం పట్ల తల్లిదండ్రుల పట్ల బాధ్యత మెలగాలని తెలియజేసారు. తదుపరి పాఠశాల ప్రిన్సిపల్ జై కృష్ణ మాట్లాడుతూ పలు రకాల జాతులు కులాలు, మతాలు వాళ్ళు అందరూ కలిసి ఒకటిగా జరుపుకునేటటువంటి జాతీయ పండుగలలో ఈ గణతంత్ర దినోత్సవం ఒకటి అని పిల్లలకి సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటలు పోటీల్లో విజేతలుగా నిలిచినటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఆజాద్, జయకృష్ణ చేతుల మీదుగా బహుమతి ప్రదానోత్సవం జరిగింది. అంతేకాకుండా దిశా సంస్థ వాళ్లు నిర్వహించిన మ్యాథ్స్, సైన్స్ మరియు ఇంగ్లీష్ ఒలింపియాడ్ పరీక్షలో ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మొమెంటో అందజేశారు.



## విధుల్లో నిర్లక్ష్యం వీడాలి: సచివాలయ ఉద్యోగులు బాధ్యతతో పని చేయాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు హెచ్చరిక

ఒంగోలు, మేజర్‌న్యూస్: విధుల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించబోనని జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా హెచ్చరించారు. సోమవారం జాయింట్ కలెక్టరు ఆర్.గోపాల కృష్ణతో కలిసి ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో ఆమె వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. వివిధ కేటగిరీలలో సచివాల యాల ద్వారా అందించాల్సిన సేవలు పేలవంగా ఉండడం, ఎంపిడివోల పర్యవేక్షణ సరిగా లేకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరాయకొండ, ఎర్రగొండపాలెం ఎంపిడివోలకి షోకాజు నోటీసులు జారి చేయాలని జెడ్పీ సిఈవోకు చెప్పారు. స్కూల్ టాయిలెట్ల తనిఖీ,



బయోమెట్రిక్ హాజరు, ఏపి సేవా సర్వీసుల పేమెంట్ డబ్బులు సకాలంలో జమ చేయడం, హౌస్ జియో కో-ఆర్డినేట్స్, ఎన్.పి.సి.ఐ. నమోదు విషయంలో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సాహించబోనని ఆమె స్పష్టం చేశారు. పలుమార్లు చెప్పినా ఈ విషయాలలో పురోగతి కోసం ఎందుకు ప్రత్యేకంగా దృష్టి సారించడం లేదని ఎంపిడివోలపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఫిబ్రవరి ఒకటిన సామూహిక గృహ ప్రవేశాలు ఉన్నందున పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో హౌసింగ్ పిడి పి.శ్రీనివాస ప్రసాద్, డిపివో వెంకట నాయుడు, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, జెడ్పీ సిఈవో చిరంజీవి, సిపివో వెంకటేశ్వర్లు, పరిశ్రమలు జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## క్విస్ ఫార్మసీ అధ్యాపకుడు ధనమూర్తికి ప్రశంసా పత్రం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా క్విస్ ఫార్మసీ అధ్యాపకులు ఎన్. ధనమూర్తి అవార్డు అందుకున్నారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలు పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో జిల్లా యంత్రాంగం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలల జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏఆర్ దామోదర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని ప్రదానం చేశారు. క్విస్ విద్యాసంస్థల చైర్మన్ డా . ఎన్. సూర్యకళ్యాణ్ చక్రవర్తి, వైస్ చైర్మన్ డా. శ్రీ గాయత్రీ, ప్రిన్సిపాల్ డా కిషోర్‌బాబులు అభినందించారు. ఎలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని కొనియాడారు.

## జన్మదిన వేడుకలలో గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: విప్పర్ల శేషు కుమార్తే పుట్టిన రోజు సందర్భంగా వినుకొండ బృందావనం ఫంక్షన్ హాల్‌లో జరిగిన పుట్టినరోజు వేడుకల్లో దర్శి నియోజక వర్గం ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలిత్ సాగర్ కడియాల రమేష్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వీరప్పనేని వెంకన్న చౌదరి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ఎండ్లూరి చిట్టిబాబుకి ప్రశంసాపత్రం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉద్యోగ విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఒంగోలు బీసీ కార్పొరేషన్ ఉద్యోగి ఎండ్లూరి చిట్టిబాబుకు జిల్లా పెద్దల నుండి ప్రశంసలు అందుకున్నారు. ఆదివారం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ చేతుల మీదగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా చిట్టిబాబుకు బిసి కార్పొరేషన్ సహచర ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు

## ఉత్తమ అధికారిగా శ్రీనివాసరావుకు ప్రశంసాపత్రం



ఒంగోలు, మేజర్ న్యూస్ : జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో వ్యవసాయ విస్తరణ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న తోటపల్లి శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఉద్యోగ విధుల్లో ఉత్తమ సేవలు అందించినందుకు ఆదివారం పోలీసు పరేడ్ మైదానంలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో శ్రీనివాసరావుకు ఈ ప్రశంసా పత్రాన్ని ప్రదానం చేశారు. వ్యవసాయ శాఖాధికారులు, ఉద్యోగులు శ్రీనివాసరావు కు అభినందనలు తెలియజేశారు.

## దివ్యాంగులకు ఉచితంగా పరికరాల పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: దివ్యాంగులకు ఇచ్చే పరికరాల నమోదు కొరకు ఈ నెల 29వ తేదీ బుధవారం గిద్దలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సంబంధించిన దివ్యాంగులకు, వృద్ధులకు అలింకో సంస్థ ద్వారా చేతి కర్రలు, చంక కర్రలు, వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు, మూడు చక్రాల సైకిల్లు, అంధుల చేతి కర్రలు, ఎల్బో క్రచెస్, రోల్ టైర్స్, బ్యాటరీ సైకిల్స్ 80 శాతం శారీరక దివ్యాంగత్వం కలిగి ఉన్నవారికి, మొదలగు పరికరాలు అవసరం అయిన వారి కొరకు గిద్దలూరు పట్టణంలోని పి.ఆర్.కాలనీలోని ఏరియా హాస్పిటల్ నందు గుర్తింపు శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరమునకు అర్హత కలిగిన దివ్యాంగులు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల లోపు రావలెను. ఈ కార్యక్ర మానికి వచ్చే దివ్యాంగులు రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, వికలాంగత్వాన్ని సూచించే రెండు ఫోటోలు, ఇన్కమ్ సర్టిఫికేటు, యుఐడి. కార్డు మరియు వారి యొక్క ఫోన్ నెంబరు తప్పనిసరిగా తీసుకొని హాజరుకావాలని యుఐడి. కార్డు లేనివారికి కొత్త యుఐడి కార్డు అప్లై చేయుటకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలసా ఆరు మండలాల దివ్యాంగులను గిద్దలూరు పట్టణ బిజెపి ఓబీసీ మోర్చా కొప్పుల నరసింహులు కోరారు.

## డాక్టరేట్ పట్ట పొందిన గణిత శాస్త్ర అధ్యాపకుడు



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలోని గణిత శాస్త్ర విభాగం లో పని చేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ గద్దె సాంబశివరావు కు సాఫ్ట్, ఫజీ సాఫ్ట్ బూలియన్ నియర్ రింగ్స్ పై బీజ గణిత నిర్మాణాలకు సహకారాలు అనే థీసిస్ కు పిహెచ్‌డి డిగ్రీని ప్రదానం చేశారు. కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషనల్ ఫౌండేషన్, గణిత శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ డి.రమేష్ మార్గదర్శకత్వంలో పి. హెచ్. డి ని చేశారు. అంతే కాకుండా వివిధ అంతర్జాతీయ పరిశోధనా పత్రికలలో 8 పరిశోధనా పత్రాలను ప్రచురించారు. జాతీయ, అంతర్జాతీయ సమావేశాలలో పాల్గొని పరిశోధనా పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్, గణితశాస్త్ర విభాగాధ్యక్షులు డాక్టర్ కె.వి.ఎల్. ఎన్. ఆచార్యులు, గణితశాస్త్ర అధ్యాపక సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురం సాంబశివరావు



బాపట్ల, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందించిన వారికి రోటరీ సేవా పురస్కారాలు ఒకేషనల్ అవార్డ్స్ కార్యక్రమం ఒకేషనల్ సర్వీస్ చైర్మన్ తోట కృష్ణ, బాపట్ల రోటరీ అధ్యక్షులు కోళ్లపూడి ఉపేంద్ర గుప్తా, కార్యదర్శి వెజెండ్ల శ్రీనివాసరావు, ట్రెజరర్ వి వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టీ.పీ. విట్టలేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వివిధ రంగాలలో సేవలందిస్తున్న వారిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురం వెంకట సాంబశివరావు ను సన్మానించారు. ఈ సందర్భంగా మాస్టారు శ్రేయోభిలాషులు కుటుంబ సమేతంగా ఘనంగా సన్మానించారు.

## శివమాలధారణ స్వాములకు తోట చిన్నా భోజన వితరణ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సి.ఎస్.పురంలోని శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం నందు మాలధారణ చేసిన పలువురు శివస్వాములకు సిఎస్‌పురం పట్టణానికి చెందిన పట్టణ టిడిపి అధ్యక్షుడు తోట వెంకటరావు(చిన్నా) మహాలక్ష్మి దంపతులు భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివస్వాములు బిక్షదాతలకు అభినందనలు తెలిపా రు.ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ మాలధారణ స్వాములకు బిక్షవసతి కల్పించడం అభినందనీయమని బిక్షదాతలకు పరమేశ్వరుడు ఆయురారోగ్యాలు అష్టఐశ్వర్యాలు కలిగించాలని కోరుకుంటున్నట్లు అన్నారు.

# యువతకు ఉద్యోగ కల్పనలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం




బాపట్ల, మేజర్‌న్యూస్: మోడీ ప్రభుత్వం దేశంలో నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో ఘోరంగా విఫలం కావడంతో పాటు నిరుద్యోగం రికార్డ్ స్థాయిలో పెంచుతున్నారని, సమగ్ర యువజన విధానం ద్వారా నిరుద్యోగ సమస్య నిర్మూలించవచ్చని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు తెలిపారు. సోమవారం స్థానిక అంబేద్కర్ భవన్ లో ఏఐవైఎఫ్ బాపట్ల జిల్లా ప్రథమ మహాసభ సభలో ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు పాల్గొని మాట్లాడుతూ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీని అమలు చేయకపోవడంతో దేశంలో నిరుద్యోగం రికార్డ్ స్థాయిలో రోజు రోజు పెరుగుతుందని, ప్రభుత్వ రంగ సంస్థలన్నీ మూసివేస్తూ ప్రైవేటీకరణ చేస్తున్న మోడీ ప్రభుత్వం వ్యతిరేకంగా యువత ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఉద్యోగాలు కల్పించండి అంటే నిరుద్యోగులపై లాఠీచార్జి చేస్తూ అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటని, దేశ అభివృద్ధిలో యువతకు భాగస్వామ్యం కల్పించకుండా కార్పొరేట్ వ్యక్తులకు అప్పగించడం దేశ సంపదంత కూడా ఆదాని కి దోచిపెడుతున్నారని విమర్శించారు. లౌకిక రాజ్యం ద్వారానే బలహీన వర్గాలకు ఉపయోగం జరుగుతుందని, మోడీ రాజ్యాంగ మార్పు కోసం కుట్ర వేస్తూ, కేంద్ర హెూం శాఖ మంత్రి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనిత వ్యాఖ్యలు చేయడం నిదర్శనం అని అన్నారు. అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 22 రాష్ట్ర మహాసభలో ఫిబ్రవరి 6 నుండి 9వ తేదీ వరకు శ్రీకాకుళం నగరంలో నిర్వహిస్తున్నట్లు లెనిన్ బాబు తెలిపారు.ఫిబ్రవరి 6న వేలాదిమంది నిరుద్యోగులతో ప్రదర్శన బహిరంగ సభ 7 ,8,9 ప్రతినిధిల మహాసభ నిర్వహిస్తామని మహాసభల్లో సమగ్ర యువజన విధానం,వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, ప్రభుత్వ రంగ సంస్థలపరిరక్షణ, ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల నూతన నోటిఫికేషన్ల , వివిధ అంశాలపై చర్చించి భవిష్య ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. బాపట్ల జిల్లా కన్వీనర్ బిజిలీ బాబు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ ఏఐవైఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సుభాని, ఏఐవైఎఫ్ నాయకులు ఏసు బాబు, పొలిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని 2024-25 సంవత్సరం మార్చి నెలలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా మండలంలోని దొడ్డిచింతల సీతారాంపురం చిన్న ముప్పాళ్ళపాడు నందనవనం ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను కనిగిరి వైఎస్ఆర్సీపీ ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయన యాదవ్ ఆధ్వర్యంలో చిట్యాల వెలుగొండారెడ్డి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ చిట్యాల విజయ భాస్కర్ రెడ్డి, మండల వైసీపీ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గుర్రం పెద్దిరాజు పాల్గొని మాట్లాడుతూ చిట్యాల విజయ భాస్కర్ రెడ్డి చేస్తున్న స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం విద్యార్థులకు మరింతగా ఉపయోగ పడుతుందని ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యా దానం లాంటి మహెూన్నత కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు. అలానే ప్రతీ పాఠశాలలో పరీక్ష ఫలితాలలో మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థికి ఐదు వేల రూపాయల నగదు, రెండవ ర్యాంక్ సాధించిన విద్యార్థికి మూడు వేల రూపాయల నగదు బహుమతిని ప్రకటించారు. అలానే మండలంలో టాప్ ర్యాంక్ విద్యార్థికి అలాగే తల్లి తండ్రులు లేని విద్యార్థులకు ఇంటర్మీడియట్ ఫీజు ట్రస్ట్ తరుపున చెల్లిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యక్కంటి శ్రీనివాస్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, వెలుగొండరెడ్డి, సర్పంచ్‌లు భవనం కృష్ణారెడ్డి, మధురెడ్డి, కలుకూరిచిన్న కొటికల లింగేశ్వరావు, ఎంపిటిసిలు నారాయణ స్వామీ రాజు, రాజా గురుప్రసాద్, రమణారెడ్డి బాలాజీ, వెంకట కాశయ్య, వెంకటరెడ్డి, మోహనరెడ్డి, నాగర్జునరెడ్డి, సాంబిరెడ్డి, మౌలాలినారాయణ, వెంకటస్వామి రెడ్డి, వెలుగొండయ్య, తిరుపతిరెడ్డి, కమాల్, గోపీ, బాలబ్రా హ్మం, పార్టీ నాయకులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మీకు దండాలయ్యా మా సమస్యను పరిష్కరించండి



బాపట్ల మేజర్ న్యూస్: కలెక్టర్ కు ఎస్పీకి చేతులెత్తి దండం పెడుతున్నాం అయ్యా మా గ్రామంలో నుండి అతిథి గృహాలు తొలగించాలని మా విన్నపం. పోయిన వారం ప్రజా సమస్య పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కు అర్జీ ఇచ్చి ఉన్నాము కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఇద్దరు ఉద్యోగులను పంపి దర్యాప్తు చేసి మీకు న్యాయం చేస్తామని చెప్పారని పనులు మానుకొని ఇళ్ల వద్దే ఎదురు చూసామని వారం అవుతున్న మా గ్రామం వైపు ఎవరు విచారణకు రాలేదని తెలియజేశారు. ఎస్పీ ని కలిసి మాకు న్యాయం చేయాలని అభ్యర్థించడానికి మా గ్రామస్తులందరం వస్తే మమ్మల్ని గేటు బయటే నిర్బంధించారు వెళ్లడానికి వీలు లేదంటూ హుకుం జారీ చేశారు. మరి హుకుం జారీ ఆదేశాలు లాడ్జిలపైన వ్యభిచార గృహాల పైన ఎందుకని అమలు చేయరు అని ప్రశ్నించారు గ్రామస్తులు. అనంతరం సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు భాగ్య శ్రీధర్ సారథ్యంలో నలుగురు గ్రామస్తులకు ఎస్పీ కార్యాలయంలో అర్జీ ఇచ్చుటకు అనుమతిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి తన్నీరు సింగరకొండ, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలుగు నాటకరంగ ఘనాపాటి కొర్రపాటి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆధునిక తెలుగు నాటకరంగ వైతాళికులు శతాధిక నాటక రచయిత డాక్టర్ కొర్రపాటి గంగాధర రావు బాపట్ల వాస్తవ్యులగుట బాపట్ల పట్టణానికి ఎంతో గర్వకారణం అని రావూరి నరసింహ వర్మ పేర్కొన్నారు. బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన కొర్రపాటి గంగాధర రావు 39వ వర్ధంతి సభకు సాహితీ భారతి అధ్యక్షులు రావురి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు .కొర్రపాటి గంగాధర్ రావు 130కి పైగా నాటకాలు నాటికలు రచించి తెలుగు నాటక రంగ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. మాయని మమత ,ఇద్దరు మిత్రులు వంటి సినిమాలకు మాటలు రాశారన్నారు. కళావని సంస్థను స్థాపించి ఎందరో రంగస్థల నటులను గొప్పగా తీర్చిదిద్దారన్నారు. ప్రజాకవి డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కొర్రపాటి వైద్య వృత్తి చేస్తూ రోగులను ఆరోగ్యవంతులను చేసారని మరోవైపు అభ్యుదయ నాటకాలు రచిస్తూ సామాజిక రుగ్మతలు రూపుమాపి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేశారన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ కొర్రపాటి 130 నాటక నాటికలను ఏడు కథలను 20 నవలలను 12 రేడియో నాటికలను 65 రంగస్థల వ్యాసాలను రచించారన్నారు. ఈ సభలో ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, పువ్వాడ వెంకటేశ్వర్లు తదితరులు కొర్రపాటి గంగాధర రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## కోడిపందేలు ఆడుతున్న 8 మంది అరెస్ట్



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం రాజీవ్ గాంధీ కాలనీ లో పక్కా సమాచారంతో కోడిపందాలు ఆడుతున్న జూదరులను 8 మందిని అదుపులోకి తీసుకున్న బాపట్ల పట్టణ సీఐ రాంబాబు. వీరి వద్ద మూడు పుంజులు, 6080 సొమ్మును స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేశామని కోర్టుకు హాజరు పరుస్తామని తెలిపారు సీఐ.

## రోడ్డు నిబంధనలు తప్పక పాటించాలి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని బైపాస్ రోడ్డు పైన ఈ మధ్యకాలంలో జరిగిన రోడ్డు ప్రమాదం దృష్టిలో పెట్టుకొని బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఉత్తర్వులు మేరకు చీరాల డిఎస్పి ఎండి మొయిన్ ఆదేశాల మేరకు చీరాల రూరల్ సిఐ శేషగిరి రావు సూచనలపై వేటపాలెం ఎస్ఐ ఎం.వెంకటేశ్వర్లు బాబు తన సిబ్బంది సహకారంతో బైపాస్ జంక్షన్ ఏరియా నందు ఇసుకతో నింపిన డ్రమ్స్, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల మీకు మీ తోటి వారికీ కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని, పిల్లలపై ప్రేమతో వారికీ బైక్ ఇవ్వడం కూడా నేరమే అవుతుందని హెచ్చరించారు.

## గ్రామాలలో పారిశుధ్యం మెరుగుపరచండి



అద్దంకి, మేజర్‌న్యూస్: ఎంపీడీవో బి. సింగయ్య గ్రామాలలో పారిశుధ్యం మెరుగుపరచాలని ఎంపీడీవో బి. సింగయ్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయము నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి సింగయ్య అధ్యక్షతన వివిధ అభివృద్ధి కార్యక్రమములు మరియు మండలములో జరుగు చున్న శానిటేషన్ కార్యక్రమములు శానిటేషన్ యాక్షన్ ప్లాన్ వంటి అంశాలపై పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇంటింటా చెత్త కలెక్షన్ క్రమబద్ధంగా ప్రతిరోజూ తప్పనిసరిగా జరిపించాలని, మురుగునీరు నిల్వ లేకుండా చేయాలనీ సూచించారు. నెలలో రెండుసార్లు కాల్వలలో ఎబెట్ స్ప్రే చేయాలి. ప్రతినెల రెండు సార్లు మంచినీటి ట్యాంకులు శుభ్రపరచడం, రెండుసార్లు వీదులలో చెత్త శుభ్రం చేయడం, నాలుగుసార్లు ఫాగింగ్ చేయించాలని అన్నారు. హౌస్ టాక్స్ కలెక్షన్ విషయమై చర్చించడం జరిగింది. సమావేశంలో ఈవో ఆర్ డి ప్రసాదు, కార్యదర్శు లు ఉన్నారు.

## సర్పంచ్ ఆదిలక్ష్మి దంపతులను సత్కరించిన డాక్టర్ గ్లోరీ యానెట్ సాపాటి



పిట్లలవానిపాలెం, మేజర్‌న్యూస్: ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత లక్కింరెడ్డి ఆదిలక్ష్మి వెంకటపతి రాజు దంపతులను ఘనంగా సత్కరించిన మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఉత్తమ సర్పంచ్ అవార్డు మంతెన వారి పాలెం పంచాయతీ కి రావడం గర్వించదగిన విషయమని ఈ సందర్భంగా తెలియజేశారు. గ్రామ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ఆలోచిస్తు, పనిచేస్తున్న శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సహాయ సహకారంతో మంతెనవారి పాలెం గ్రామాన్ని మోడల్ పంచాయతీ గా తీర్చి దిద్దుతారని, మీరు చేసిన గ్రామ అభివృద్ధిని మిగతా గ్రామాలకు ఆదర్శమని, కోవిడ్ సమయంలో మీరు చేసిన సేవా కార్యక్రమాలు,మీ ఆలోచన విధానం హర్షించదగినది. మీరు ఇంకా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## సమిష్టిగా పనిచేస్తే గ్రామాల అభివృద్ధి: శివన్నారాయణ



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: గ్రామాల అభివృ ద్ధికి ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయా ల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివన్నారాయణ తెలియజే శారు.సోమ వారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యెల్లమాటి మోహన్ అధ్యక్షతన మండల పరి షత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల సూచనలు సలహాలు మేరకు అధికారులు గ్రామాల అభివృద్ధికి పనిచేయాల న్నారు. ప్రభుత్వం అందించే అభివృద్ధి నిధుల ద్వారా గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు.ఈ సందర్భంగా పలు అంశా లపై సమావేశంలో చర్చించారు, ముందుగా మండల శాఖ అధికారులు తమ శాఖల పనితీరును సమావేశంలో వివరించారు.కార్యక్రమంలో జడ్పిటిసి గాజుల హేమలత, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పార్వతి, ఎంపీటీసీలు, సర్పంచులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంపీడీవో అవార్డు అందుకున్న సురేష్ బాబుకు ఘన సత్కారం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: జిల్లాస్థాయిలో ఉత్తమ ఎంపీడీవో అవార్డును అందుకున్న సంతనూతలపాడు మండల ఎంపీడీవో డి.సురేష్ బాబును సోమవారం సంత నూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో మం డల పరిషత్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది బొకే అందజేసి సత్కరించారు. సంతనూతలపాడు, మంగమూ రు, పంచాయతీల కార్యదర్శి ఎన్. ప్రతాప్ కుమార్ ఆధ్వ ర్యంలో సంతనూతలపాడు ఒకటి, రెండు, మంగమూరు సచివాలయాల సిబ్బంది జిల్లాస్థాయి ఉత్తమ అవార్డు అందుకున్న డి.సురేష్ బాబును సత్కరించారు. మండల పరిషత్ ఏవో ఈదర విజయలక్ష్మి, ఈఓ.ఆర్.డి ఎం.రమణమ్మ, ఎంజీ.ఎన్ఆర్ఇజీఎస్ మండల ఏపీవో వాసంతి, సంతనూతలపాడు మండల పరిషత్ సిబ్బంది ఈ సందర్భంగా ఎంపీడీవో సురేష్ బాబుకు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# మిర్చి ఘాటుకు రైతు కన్నీరు

- పెరిగిన పెట్టుబడి ఖర్చులు, తగ్గిన దిగుబడులు
- ముడత తెగుళ్లతో రైతుకు కోలుకోలేని దెబ్బ
- అధిక కూలీ రేట్లుతో ఆందోళనలో మిర్చి సాగు రైతులు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలో ఈ ఏడాది మిర్చి సాగు చేసిన రైతులకు ఘాటు తగ్గింది. వరుస తెగుళ్లతో రైతు కోలుకోక ఇబ్బందులు పడుతుంటే మరో పక్క మిర్చికి ధరలు తగ్గిపోవడంతో మిర్చి సాగు చేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. పెరిగిన పెట్టుబడులు ఒక వైపు, దిగుబడులు చూస్తే మరొక వైపు, మిర్చి రైతును కన్నీరు పెట్టిస్తున్నాయి. ఇదిలా ఉండగా కూలీ రేటు రోజుకు 600 ఉండడంతోపెట్టిన పెట్టుబడులు వస్తాయో లేదో అని రైతు కన్నీరు కారుస్తున్నడు.ఎకరానికి రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు పెట్టుబడులు పెట్టారు. ముడత తెగుళ్లతో సోకడంతో దిగుబడి కూడా గణనీయంగా పడిపోయింది. ఎకరానికి 30 క్వింటాళ్లు కావాల్సిన మిర్చి తోటలు, 10 లేక 15 క్వింటాళ్లకే పడిపోయాయి.అందులోనే సగానికి పైగా తెల్లకాయ తేలుతుందని రైతులు వాపోతున్నారు.దీంతో రైతులు పెట్టుబడి పోను కూలి, కోత, ఖర్చులకే సరిపోయే పరిస్థితి ఏర్పడింది. మండలంలో ఖరీఫ్, రబీలో కలిపి మిర్చి



పంట సాగు చేశారు. ప్రధానంగా తేజ రకంగా ఎక్కువగా, ఆరుమూరు అనే రకాల సాగు చేశారు. ప్రస్తుతం గత 20 రోజుల నుంచి ముమ్మరంగా మిర్చి కోతలు కోసి కల్లాల్లో ఆర బెట్టారు. అమ్మకాలు కూడా చేస్తున్నారు. కొంత మంది రైతు లు గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లి అమ్ముకుంటుం డగా మరి కొంత మంది రైతులు కల్లాల్లోనే దళారులకు అమ్ము కుంటున్నారు. తేజ రకం రూ.14వేలు,రూ.15వేలకు కొనుగో లు చేస్తున్నారు. దళారులైతే ఇంకా రేట్లు తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. దీంతో అసలే తెగుళ్లతో దిగుబడి రాక మిర్చి సాగు చేసిన రైతులు అల్లాడుతుంటే మరో వైపు దళారులు నిలువునా మిర్చి రైతులను మోసం చేస్తున్నారు. మండలం లోని గ్రామాల్లో అత్యధికంగా తేజా రకాన్ని సాగు చేశారు. మిగతా రకాలుగా కూడా తక్కువగా సాగు చేశారు. మండల లో వ్యవసాయ శాఖకు సంబంధించిన అధికారు లు రైతు లకు అవగాహన కల్పించకపోవడం ఏ సమయంలో ఎలాం టి మందులు పిచికారి చేయాలో చెప్పకపోవడం రైతులకు మిర్చి పంటపై సరైన అవగాహన లేకపోవడంతో ఇలా దిగుబడులు తగ్గిపోయాయని తెగుళ్లకు ఏ మందు పిచికారి చేయాలో రైతుల నష్టపోవడానికి ఒక కారణమని అన్నారు. ఎలాగైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వ్యవసాయ శాఖ అధికారులు మిర్చి సాగర్ రైతులను ఆదుకోవాలని కోరారు.

## పేకాటరాయుళ్లు అరెస్టు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: జూదగా ళ్లపై ఎస్సై బసవరాజ్ దాడి చేసి 50,750 రూపాయలను స్వాధీనం చేసుకుని ఏడుగురిని ఆదివారం అదుపులోకి పోలీసులు తీసుకున్నారు మండలంలోని లేళ్లపల్లి గ్రామ సమీపంలో కొండల వద్ద పేకాట ఆడుతున్న సమాచారం తెలుసుకొని ఎస్సై శివ బసవరాజ్ తన సిబ్బందితో దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు.

## పశు వైద్యశిబిరం



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలం లో ప్రతి ఏటా జనవరి మాసంలో పశు వులకు వచ్చే చిన్నపాటి వ్యాధులను నివారించేందుకు మండలంలోని అన్ని గ్రామాల్లో పశువైద్యశిబ్బా కేంద్రాలను నిర్వహిస్తున్నామని ఏరియా పశు సంరక్ష ణ సహాయ సంచాలకులు ఎన్.శ్రీరా ములు అన్నారు. మండలంలోని ముడివేముల గ్రామంలో సోమవారం టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల వల్ల రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ పశు వైద్య చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశువులకు, దూడల కు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. పశువులకు గర్భకోశ వ్యాధులు ఉన్నట్లయితే నిర్ధారణ చేశామని అందు కు అవసరమైన మందులు పాడిపశువుల రైతులకు అందజేశామని వైద్యాధి కారి శ్రీరాములు అన్నారు. పశువులు ఈ సీజన్లో ఎదకు రాకపోతే ఎదకు వచ్చే విధంగా అవసరమైన మందులను పంపి ణీ చేశామని గ్రామాల్లోని సచివాల యా ల్లో ఉద్యోగం చేస్తున్న పశుసంరక్షణ సహా యకుల సలహాలు సహకారం పొందా లని వైద్యాధికారి శ్రీరాములు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్ప ంచ్ దర్శి రాధాకృష్ణమూర్తి, పశు సం రక్షణ ఉద్యోగి నాగరాజు నాయక్, గ్రామ స్తులు, పాడి పశువుల రైతులు పాల్గొన్నారు.

# నూతన మద్యం పాలసీ అప్లికేషన్స్ నేటి నుంచి స్వీకరణ

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఎక్సైజ్ శాఖ మద్యం పాలసీలో కల్లుగీత కార్మికులకు బాపట్ల జిల్లాలో 12 దుకాణాలు లాటరీ పద్ధతిలో జిల్లా కలెక్టర్ కేటాయించారు. ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు బాపట్ల, చీరాల, రేపల్లె పట్టణ ప్రాంతాల్లో, అద్దంకి, అమృతలూరు, కారంచెడు, నగరం, ఇంకొల్లు, రేపల్లె రూరల్, చుండూరు, జె. పంగులూరు, వేటపాలెం మండలంలోని దుకాణాల ప్రతిపాదనలు ఆమోదం కొరకు మంగళగిరిలోని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ కు జిల్లా ఎక్సైజ్ అధికారి జి దేవ దట్టా పంపి ఉన్నారని, కలెక్టర్ చే ఆమోదింపబడిన దుకాణాల యాజమాన్యం పొందుపరిచిన



వివరాలు అప్లికేషన్ రూపంలో నేటి నుండి స్వీకరిస్తామని ఫిబ్రవరి 5 వరకు గడువు ఉందని తెలిపారు బాపట్ల ఎక్సైజ్ సీఐ పాలపర్తి గీతిక.

# గిరిజనులపై కక్ష సాధింపు మానుకోవాలి

చీరాల, మేజర్‌న్యూస్: వివక్ష పూరితంగా పదేపదే వేధింపులకు గురిచేస్తున్న ఈపురుపాలెం పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకొని పేదలైన గిరిజనులకు న్యాయం చేయాలని ప్రజా వేదిక రాష్ట్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మడి ఏసు రత్నం అన్నారు. సోమవారం చీరాల రోడ్లు భవనాలు కార్యాలయంలో ఇపురుపాలెంలో హైకోర్టు పరిధిలో ఉన్న కేసు కు సంబంధించి పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన నోటీసులను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గుమ్మడి ఏసు రత్నం మాట్లాడుతూ 1974లో ఇపురుపాలెం గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 206/2 సి 1లో రెండున్నర సెంట్లు స్థలం కొనుగోలు చేసి అప్పటి నుంచి నేటి వరకు తమ పూర్వీకులు మేము పంచాయతీకి పన్నులు వగైరా చెల్లించుకుంటు న్నమ న్నారు. తమ ఇంటి ఎదురు ఆర్ అండ్ బి స్థలం వాడుకుం టున్నమని దానికి కొందరు చోట నాయకులు కుట్ర పన్ని



వివక్ష చూపిస్తూ ప్రతిసారి పంచాయతీ కార్యదర్శితో కుమ్మక్కై తమను పదేపదే వేధిస్తున్నారని అన్నారు. పంచాయతీ పరిధిలో ఆక్రమణకు గురైన ఆర్ అండ్ బి రోడ్డును ఎక్కడ కట్టడాలు తొలగించకుండా ఎస్టీలమనే వివక్షతో తమను వేధిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు తక్షణమే తమ అనుమతులు లేకుండా రోడ్డు కు అనుకొని ఉన్న ఇళ్లను సైతం కూల్చాలని ప్రయత్నిస్తున్న పంచాయతీ కార్యదర్శిపై, ప్రోత్సహిస్తున్న చోట నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కంప్యూటర్ ల్యాబ్ వసతి కల్పించాలని వినతి

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కళాశాల అభివృద్ధికి త్వరలో డిగ్రీ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నూతన కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి ఉన్నారని తెలిపారు శ్రీ సరస్వతి మెమోరియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగమణి. బాపట్ల పట్టణం సూర్యలంక రోడ్డు లోపల శ్రీ సరస్వతి మెమోరియల్ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్ లో ప్రిన్సిపాల్ నాగమణి విద్యార్థినీల తల్లిదండ్రులతో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను చదువు, కళాశాల వసతులు పరంగా ఉన్న లోపాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీకాం కంప్యూటర్స్ విద్యార్థిని తండ్రి దండే శ్రీనివాస రావు మాట్లాడుతూ మా పిల్లలు కంప్యూటర్ కోర్సులో బాగా వెనుకబడి ఉన్నారని బయట ప్రైవేట్ ఇన్స్టిట్యూట్ ద్వారా కోర్సులు నేర్చుకుంటున్నారని వాటికి వేలకు వేలు ఫీజులు కడుతున్నామని ఆ సౌకర్యాన్ని కళాశాలలో ఏర్పాటు చేస్తే



పిల్లలకు ఉపయోగపడుతుందని తెలియజేశారు. ప్రిన్సిపల్ నాగమణి మాట్లాడుతూ కంప్యూటర్ ల్యాబ్ కొరకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కు తెలుపగా సానుకూలంగా స్పందించి త్వరలోనే అధునాతన సాంకేతిక వసతులతో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. వీలైనంత త్వరలో స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ నాగమణికి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమములో విద్యార్థినీల తల్లిదండ్రులు లెక్చరర్స్ అబ్దుల్ కలాం, లావణ్య, రమణారావు, నైమిషా, వసంత పాల్గొన్నారు.

## టిఏ జాఫర్‌కు ఉత్తమ అవార్డు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంప ట్నం మండలంలోని ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ కార్యాలయంలో టెక్నికల్ అసిస్టె ంట్ గా (టి ఎ) గా పనిచేస్తున్న షేక్ జాఫర్ విధి నిర్వహణలో తాను చేసిన సేవలకు గుర్తింపుగా 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా డమ పీడి విజయలక్ష్మి చేతుల మీదగా ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం అవార్డును అందుకున్నారు. ఈ సందర్భముగా టిఏ జాఫర్ ను మండలములోని ప్రజాప్రతిని ధులు, అధికారులు, ఎంజీఎన్ ఆర్ ఇ జి ఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# అర్జీదారుల సమస్యల పరిష్కారానికి శ్రద్ధ చూపండి: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నమోదయ్యే అర్జీలను పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ సారించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించారు. మా సమస్యలు పరిష్కరించండంటూ బాధితులు అర్జీల ద్వారా జిల్లా కలెక్టర్ కి విన్నవించారు. వినతిపత్రాలను పరిశీలించిన కలెక్టర్ కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపారు. పీజీఆర్ఎస్ లో 121 అర్జీలు నమోదు అయ్యాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అధికారులు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సు, సర్వే గ్రామ సభలలో వచ్చిన అర్జీలలో 3400 అర్జీలు ఆడిటింగ్ కు ఉన్నాయన్నారు. వాటిని పరిశీలించి 100% పరిష్కరించాలని అన్నారు. నిజాం పట్నం, మార్టూరు, కారంచేడు, జె పంగులూరు, భట్టిప్రోలు, చీరాల మండలాలలో అర్జీలు సక్రమంగా ఆడిటింగ్ జరగడంలేదన్నారు.వాటిని పరిష్కరించకపోవడం పై ఆయన ఆరా తీశారు. పెండింగ్ అర్జీలపై పూర్తిస్థాయిలో ఆడిట్ చేయాలని, గడువులోగా పరిష్కరించాలని వీక్షణ సమావేశం ద్వారా మండల అధికారులను ఆదేశించారు. బాపట్ల, రేపల్లె, చీరాల రెవెన్యూ డివిజన్ పరిధిలో అర్జీల పరిష్కారం పై



ఒక టీం ని ఏర్పాటు చేసుకోవాలని ఆర్డీవో లను ఆదేశించారు. ఆయా శాఖలలో పెండింగ్ లో ఉన్న అర్జీలను వెనువెంటనే పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు, హైటీ కార్యక్రమానికి హాజరుకాని అధికారులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. జాతీయ పండుగ పట్ల నిర్లప్తంగా వ్యవహరించడం క్షమార్హులని అన్నారు. అధికారులు స్టాల్స్ ఏర్పాటు చేశారు కానీ అందులో ఆయా శాఖల అధికారులు లేకపోవడం మంచి పద్ధతి కాదని అన్నారు. గణతంత్ర దినోత్సవానికి గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. వేడుకలకు హాజరైన అధికారులను ఆయన అభినందించారు.జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం ఈనెల 28వ తారీఖున ఉదయం 11 గంటలకు స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని వీక్షణ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారులందరూ ఉదయం 10.30 గంటలకు హాజరు కావాలని తెలిపారు. ఆయా శాఖల జిల్లా అధికారులు నివేదికను, పిపిటి రూపంలో అందజేయాలన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులకు వివరించేటప్పుడు నివేదిక కు, పి పి టి కు తేడా లేకుండా అధికారులను జాగ్రత్త వహించాలన్నారు. మంత్రులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చేలా సమగ్ర సమాచారంతో అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు.బాపట్లకు 20 సూత్రాల చైర్మన్ లంక దినకర్ ఈనెల 30వ తారీఖున వస్తున్నారని కలెక్టర్ అన్నారు. ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్లో కేంద్ర పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. అందుకు సంబంధించి అధికారులు ఆయా పథకాల అమలు తీరుపై నివేదిక తయారు చేయాలన్నారు. పి పి టి ద్వారా చైర్మన్ కు వివరించాలన్నారు. పథకాల అమలులో జిల్లా ప్రగతిని చూపేలా వివరాలు ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రివర్యు లు మూడోదఫా కలెక్టర్ల కాన్ఫరెన్స్ ఫిబ్రవరి రెండో వారంలో జరుగుతుందని అధికార సమాచారం అందినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గతంలో రెండు కాన్ఫరెన్స్ లలో 36 శాఖల పై రెండు రోజులు పాటు సమీక్ష జరగడం వలన జిల్లాపై పూర్తిగా వివరించే అవకాశం లభించలేదని అన్నారు. ప్రస్తుతం 36 శాఖల సెక్రటరీలు ప్రజెంటేషన్ అంశాలను తయారు చేసి ముందుగా జిల్లా కలెక్టర్లకు అందజేస్తారని అన్నారు. ఈ నేపథ్యంలో సమస్యలు చెప్పుకోవడానికి, జిల్లా గురించి వివరించడానికి అవకాశం కల్పిస్తారని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు, తీసుకుంటున్న చర్యలతో జిల్లా మొదటి స్థానంలో ఉంచేందుకు అధికారులు కృషి చేయాల న్నారు. అధికారులు స్పందించకపోతే చర్యలు తీసుకుం టామని తెలిపారు. డేటా తయారు చేసే క్రమంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో చర్చించి లోటుపాట్లు లేకుండా నివేదిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఆయా శాఖల అభివృద్ధి పనుల కోసం భూసేకరణ పై రెవెన్యూ డివిజన్ అధికారి,జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా సంయుక్త కలెక్టర్ లతో చర్చించి పరిష్కరించుకోవాలని అన్నారు. విశేష సేవలు అందిస్తున్న రెడ్ క్రాస్ సంస్థలో సభ్యత్వ నమోదును లక్ష్యాలను బాపట్ల, చీరాల మున్సిపల్ కమిషనర్లు చేరుకున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి డి.గంగాధర్ గౌడ్, రెవెన్యూ డివిజనల్ అధికారి పి గ్లోరియా, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ నారాయణ బట్టు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 75-76 సంవత్సరముల పూర్వ విద్యార్థుల వార్షికోత్సవం ఏప్రిల్ 13న



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల మున్సిపల్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం 75 - 76 సంవత్సరాల వార్షికోత్సవములు 2025 ఏప్రిల్ 13 ఆదివారం నిర్వహించనున్నట్లు తెలిపారు బాపట్ల బోర్డ్ మున్సిపల్ హై స్కల్ పూర్వ విద్యార్థినీ విద్యార్థుల కార్యవర్గ సంఘం అధ్యక్షుడు విన్నకోట సత్య ప్రసాద్. బాపట్ల పట్టణం మున్సిపల్ హై స్కూల్ ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సమావేశం గౌరవ అధ్యక్షులు, అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలో జనవరి 26 న ఆదివారం నిర్వహించారు.75,76 సంవత్సరముల పూర్వ విద్యార్థుల వార్షికోత్సవం 2025 ఏప్రిల్ 13 న ఆదివారం నిర్వహించుకొనుటకు ఈ సమావేశంలో తీర్మానించుకున్నామని. తదుపరి సమావేశం ఫిబ్రవరి 9 వ తేదీ ఆదివారం నిర్వహించనున్నమని తెలిపారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు పర్వత రెడ్డి భాస్కరరావు, కార్యదర్శి కొలగాని సత్యనారాయణ, సభ్యులు గోపాలం దుర్గాప్రసాద్, డాక్టర్ పి.వి. కృష్ణయ్య, డాక్టర్ పి. సి. సాయి బాబు, రావూరి నరసింహ వర్మ, వక్కలగడ్డ తిలక్, తిమ్మన శ్యామ్ సుందర్, కొటికలపూడి సోమయ్య, బీమా శంకర్రావు, కాజా ఖాన్, గంటా శంకర్రావు, బొడ్డుపల్లి. శ్రీరామమూర్తి, కత్తి శ్రీనివాసరావు, పెరం వెంకటేశ్వర్లు, బాబు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధితో దేశం అభివృద్ధి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామాలు అభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుందని గ్రామ సర్పంచ్ చీరాల వెంకట లక్ష్మి అన్నారు.కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి న్యూఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ దినోత్సవ వేడుకలలో బాపట్ల జిల్లా నుంచి ఎట్రావారిపాలెం గ్రామ సర్పంచ్ పాల్గొన్నారు. స్వగ్రామం వచ్చిన వెంకటలక్ష్మి శ్రీనివాసరెడ్డి దంపతులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకట లక్ష్మి మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో భారతదేశం విశ్వగురు కావడం తథ్యమన్నారు.

## నూతన కలెక్టరేట్ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్


బాపట్ల, మేజర్‌న్యూస్: కలెక్టరేట్ ప్రతిపాదిత ప్రాంతం పరిరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కలెక్టరేట్ ప్రతిపాదిత ప్రాంతంలో కలెక్టర్ సోమవారం విస్తృతంగా పర్యటించారు. మధ్యాహ్నం మూడు నుంచి 4:40 గంటల వరకు ప్రాంతమంతా పరిశీలించారు. ప్రభుత్వ కార్యాలయాలన్నీటిలో ప్రతి శనివారం స్వచ్ఛత దివాస్ కార్యక్రమం పక్కాగా నిర్వహించాలన్నారు. చెత్తాచెదారో ఉండరాదని, కార్యాలయాల ఆవరణం పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలువురు అధికారులను ఆయన ఆదేశించారు. హెచ్ఆర్డిఏ భవనం, ఉద్యానవన విశ్వవిద్యాలయం శిక్షణ కేంద్రం, విస్తరణ శిక్షణా కేంద్రం, ఈటిసి కార్యాలయ భవనాలు, సిబ్బంది విశ్రాంతి గదులు, వసతి గ్రహాలు, వంటశాల, భోజనశాల, ఖజానా శాఖ,



రిజిస్ట్రేషన్ శాఖల కార్యాలయాల భవనాలను ఆయన పరిశీలించారు. ఆడిట్ శాఖ, బాపట్ల పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయం, ఇంటెలిజెన్సి కార్యాలయం, డ్వామా, నైపుణ్యాభివృద్ధి సంస్థ, డి ఆర్ డి ఏ, పంచాయతీ శాఖ, అగ్నిమాపక, గృహ నిర్మాణ, మత్స్య శాఖ కార్యాలయాలను పరిశీలించారు. అనంతరం ఈటీసీకి చెందిన ఆరు క్వార్టర్స్ భవనాలు, నిరుపయోగంగా ఉన్న భవనాలు వినియోగంలోకి తెచ్చేలా పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడారు. 730 సర్వే నెంబర్లో భూమి వివరాలపై తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆర్డీవోను ఆదేశించారు. కలెక్టరేట్ ప్రతిపాదిత ప్రాంతమైన 57.13 ఎకరాల భూమిని సర్వే చేసి సమగ్ర నివేదిక ఇవ్వాలని సర్వే ల్యాండ్స్ ఏడిని ఆదేశించారు. గోడ లేని ప్రాంతంలో శాశ్వతంగా ఫెన్సింగ్, లేదా ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. అంచనాలు వేసి తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆయన చెప్పారు. పరిశుభ్రతలో నిర్లప్తంగా ఉండరాదని ఆయన సూచించారు. జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.

## ఒంగోలు నగరపాలక సంస్థ శకటానికి ప్రథమ బహుమతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఈనెల 26వ తేదిన పోలీస్ పరెడ్ గ్రౌండ్స్‌లో జరిగిన వేడుకలో జరిగిన శకట ప్రదర్శనలో భాగంగా ఒంగోలు నగర పాలక సంస్థ వారు ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ ఒంగోలు కాన్సెప్ట్‌తో తయారు చేసిన శకటానికి మొదటి బహుమతి వచ్చిన సందర్భంగా, శకటం ఏర్పాటుకు శ్రమించిన ఇంజనీరింగ్, సానిటేషన్ సిబ్బందికి ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమీషనర్, మేయర్, నగర పాలక సంస్థ కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ కమీషనర్ మాట్లాడుతూ శకటం ఏర్పాటు చేయటానికి మనకి కేటాయించిన తక్కువ సమయంలో రాత్రి పగలు తేడా చూడకుండా చాలా కష్టపడి పనిచేసిన డీఈ పద్మజని అలానే అమెనిటీ సెక్రటరీలను,



సానిటేషన్ సిబ్బందిని కమీషనర్ పేరు పేరునా అభినందించారు. మేయర్ మాట్లాడుతూ ఒంగోలు చరిత్రలో మొదటి సారిగా నగర పాలక సంస్థ వారు ఏర్పాటు చేసిన శకటమునకి మొదటి బహుమతి రావటం అనేది చాలా సంతోషించ వలసిన గర్వించదగిన విషయం అని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ ఒంగోలు శకటం తయారీలో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరికి అభినందలు తెలియచేస్తూ మన నగర పలక సంస్థకి మొదటి బహుమతి రావటంలో కృషి చేసిన వారికి చిరు బహుమతులతో సత్కరించారు. కార్పొరేటర్లు శాండిల్య, చింతపల్లి గోపి, పసుపులేటి శ్రీనివాసరావు మాట్లాడుతూ శకట నిర్మాణంలో భాగస్వాములైన ప్రతి ఒకరికి అభినందనలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావుతో పాటు నగర్ మేయర్ గంగాడ సుజాత, శకటం తయారీ ఆర్ట్ డైరెక్టర్ చౌడ శ్రీను, కార్పొరేటర్లు శాండిల్య, చింతపల్లి గోపి, పసుపులేటి శ్రీనివాసరావు, యంఇ చంద్రయ్య, డీఈ పద్మజ, ఏఈ సౌజన్య, రాజశేఖర్, సానిటరీ సూపర్వైజర్ పిచ్చయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్లు మిరియం శ్రీను, శ్రీరామ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేయాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: విద్యార్థుల సంఖ్య ఆధారంగా గ్రామ పంచాయితీలో ఒక ఆదర్శ పాఠశాల ఏర్పాటు ఉండేందుకు తగిన ప్రణాళిక సిద్ధం చేయాలని గుంటూరు ప్రాంతీయ సంచాలకులు లింగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. టంగుటూరులోని మండల విద్యా శాఖ కార్యాలయాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కమిషనర్ ఆదేశాల మేరకు ఇకమీదట ఉన్నత పాఠశాలల్లో చదువుతు న్న3,4,5 తరగతుల విద్యార్థుల్ని స్థానిక ప్రాథమిక పాఠశాలల్లో కలపాలని తెలిపారు. 60 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే ఆ పాఠశాలను ఆదర్శ పాఠశాలగా మార్చాలని అందులో ఐదు తరగతులకు ఐదుగురు ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు. దాని వలన గుణాత్మక విద్యను అందించవచ్చు అని తెలిపారు. 6, 7, 8 తరగతు లలో60 లోపు విద్యార్థులు ంటే ఆ ప్రాథమికోన్నత పాఠశాలను ప్రైమరీ పాఠశాలగా చేయాలని తెలిపారు. 60 పైన ఉండి ఆట స్థలము, సొంత భవనాలు ఉంటే ఆ ఉన్నత పాఠశాల హైస్కూ ల్‌గా మార్చాలని తెలిపారు. ఈ సందర్భంగా ఏపి పాఠ శాలల్లో ఎంత విద్యార్థులు ఉన్నారో హాజరు శాతాన్ని పరిశీలించారు. ఎక్కడైనా విద్యార్థుల బోగస్ నమోదు అయినట్లు ఉంటే సంబ



ంధిత ప్రధానోపాధ్యా యు లు మీద కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్‌జెడి లింగేశ్వర రెడ్డి ఉపాధ్యాయులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాధికారి చంద్ర మౌళేశ్వ రరావు, డిసిఈబి కార్యదర్శియం, శ్రీనివాస్, మండల విద్యాధికారులు చెంచు పున్నయ్య, తన్నీరు బాలాజీ, క్లస్టర్ ప్రధానోపాధ్యారాయులు తులసి ప్రభ, సుధారాణి పాల్గొన్నారు.

## మిరపలో తామరపురుగు జాగ్రత్తలు పాటించాలి

### – ఉద్యానవన శాఖాధికారిణి ప్రత్యూష –

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మిరపలో తామర పురుగు ఎక్కువగా కనిపిస్తుందని దాని నివారణ రైతుల తగుజాగ్రత్తలు పాటించాలని ఉద్యానవన శాఖాధికారిణి ప్రత్యూష పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చదలవాడ గ్రామంలో సాగు చేసిన మిరప పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈసందర్బంగా ప్రత్యుషా రైతులతో మాట్లాడుతూ మిరపలో ప్రస్తుతం తామర పురుగు కనిపిస్తుంది అని వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. తామర పురుగు రాకుండా ఉండటానికి పైరుపై ముందస్తు పిచికారిగా వేపనూనె 10000 పిపిఎం గాఢత కలిగిన మందును లీటరు నీటికి 2 మి.లీల చొప్పున బాగా తడిసేట్లు పిచికారీ చేసుకోవాలని సూచించారు. తామర పురుగు ఆశించిన పొలాలకు రీజెంట్ 400 ఎం ఎల్ పురుగు మందును ఎకరానికి పిచికారీ రూపంలో వాడుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు ప్రగతి రైతులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతకు అభినందన



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా పనిచేస్తు ఉత్తమ అవార్డుకు ఎంపికైన గురు ప్రసాద్‌ను సోమవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి డి.బ్రహ్మయ్య ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురు ప్రసాద్ ఇంజనీరింగ్ అసిస్టెంట్గా గ్రామపంచాయతీతో పాటు, ఇతర గ్రామపంచాయతీలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ మెరుగైన సేవలు అందించినందుకు ప్రభుత్వం గుర్తించి ఉత్తమ అవార్డును అందజేసినట్లు తెలియజేశారు. సిబ్బంది అందరూ కూడా ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను ఎప్పటికప్పుడు నెరవేరుస్తూ, పై అధికారులకు నివేదికలను పంపించడంలో ముందంజలో ఉండే ప్రయత్నం చేయాలని అప్పుడు ప్రభుత్వం గుర్తించి వారి సేవలకు అవార్డులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జనార్ధన్, శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కామేపల్లి, అగ్రహారాలలో ఆరోగ్య పశు వైద్య శిబిరం




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి, అగ్రహారం గ్రామాల్లో సోమవారం ఉచితంగా ఆరోగ్య పశు వైద్య శిబిరం జరుగుమల్లి పశువైద్యాధికారి జె శ్రావణి ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ శిబిరంలో దూడలకు గేదెలకు గొర్రెలకు మరియు మేకలకు నట్టల నివారణ మందు తాగించడం జరిగిందన్నారు. చూడి పశు వులకు ఎదకు రానీ, తిరగ కట్టు పశువులను పరీక్షించి మందులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో 70 నుంచి పశువులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ అధికారి డిఎల్‌డిఏ చంద్రశేఖర రావు ముఖ్యమంత్రిగా పాల్గొనడం జరిగిందన్నారు. ఈయన పశు పోషకులకు పలు సలహాలు సూచనలు సందేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బస్సు సహాయకులు కే.ప్రసన్నకుమారి, నాగేశ్వరరావు, శేఖర్, సిబ్బంది సాంబశివరావు, శీను పాల్గొన్నారు.

## ప్రశంసాపత్రం అందుకున్న మనోహర్‌బాబు



మార్టూరు, మేజర్‌న్యూస్: 108 అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తున్న జనరాజు పల్లి మనోహర్ బాబు బాపట్ల జిల్లాలో ఉత్తమ (ఈఏంటీగా) ఎంపిక అయ్యారు. ఈ మేరకు ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతిభను గుర్తించి డిఎమ్ఎస్‌హెచ్ఓ చేతుల మీదుగా మనోహర్ బాబుకి ప్రశంస పత్రం అందజేశారు.

## ఉత్తమ సీసీగా రాయి పేరయ్య



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలం కొణిదెన క్లస్టర్ సిసిగా పనిచేస్తున్న రాయి పేరయ్య బాపట్ల జిల్లా ఉత్తమ కమ్యూనిటీ కోఆర్డినేటర్‌గా బాపట్ల జిల్లా డిఆర్ డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ పోట్లూరి పద్మ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఆదివారం బాపట్ల జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా డిఆర్ డిఎ పీడీ ప్రసంసా పత్రం అందజేశారు. మండలంలో మొత్తం మీద ఒక్కరే సిసి అయినా సరే, వెలుగు డిఆర్డిఏ కార్యక్రమాలు అమలు పరచటంలో బల్లికురవ మండలాన్ని జిల్లాలో ముందు ఉంచారని తెలియజేశారు. డిఆర్‌డిఏ వెలుగు సంస్థలో అమలవుతున్న అన్ని సంక్షేమ పథకాలు స్వయం సహాయ సంఘాలకు, గ్రామ సంఘాలకు ఉత్తమ సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా సీసీ రాయి, పేరయ్య తెలియజేశారు. ఉత్తమ సిసి అవార్డు గ్రహీత కు ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఏపీఎం రాజారావు, ఏరియా కోఆర్డినేటర్ కాకి రవికుమార్, డీపీఎంలు అభినందించారు.

## ఉత్తమ అవార్డు గ్రహీత మేరీ డిటిల్లాకు సన్మానం



దర్శి, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయ శాఖ విభాగంలో దర్శి డివిజన్ మాస్టర్ ట్రైనర్ మేరీ డేటిల్లా కు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏఆర్ దామోదర్ చేతుల మీదుగా ఉత్తమఅవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ముండ్లమూరు మండలం వేముల గ్రామంలో ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది సోమవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైలర్ జె.ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో ఎన్నడు ఆర్ వై ఎస్ ఎస్ శాఖ ద్వారా పనిచేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి గుర్తింపు లేదని, ఈ ఏడాది జిల్లా అధికారులు గుర్తించడం హర్షించదగిన విషయమన్నారు. దర్శి డివిజన్‌లో పనిచేస్తున్న మాస్టర్ ట్రైనర్ మేరీ డేటిల్లా కు ఉత్తమ అవార్డు రావడం అభినందనీయమన్నారు. ఆమె రాబోవు రోజు లలో ఎన్నోపదవులు పొందాలని అన్నారు. కార్యక్రమంలోయూనిట్ ఇన్చార్జి లు మేదరమెట్ల వేణుగోపాల్, మాలెంపాటి కోటయ్య, జి.మురళీ కృష్ణ, ఎన్‌విసుబ్బారావు, సుభాషిణి,డి.మూర్తయ్య, ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.

## ఎస్ఐ వేమనకు అభినందనలు తెలిపిన టిడిపి నాయకులు



పొదిలి,మేజర్ న్యూస్: రిపబ్లిక్ డే సందర్భంగా ఎస్పీ ఆర్ దామోదర్, కలెక్టర్ తమిమ్ అన్సారీయా చేతుల మీదుగా ఉత్తమ అవార్డు పొందిన ఎస్ఐ వి వేమన ను మండల టిడిపి నాయకులు దోర్నాల అంజిరెడ్డి, పాశం నరసింహారావులు సోమవారం కలిసి సాలువ కప్పి, బొకే అందించి అభినందనలు తెలిపారు.

## ఉత్తమ ఎస్ఐగా నాగరాజు



ముండ్లమూరు, మేజర్ న్యూస్: జనరల్ ఎలక్షన్‌లో ప్రశాంతంగా జరగడానికి ఉత్తమ సేవలు అందించిన ముండ్లమూరు ఎస్ఐ వై.నాగ రాజును జిల్లా ఎస్పి ఆర్.దామోదర్ అభినంది ంచారు. 2024లో జరిగిన జనరల్ ఎలక్షన్‌లో జిల్లాలో ప్రశాంతంగా జరిగినందుకు కేంద్ర ఎన్నికలు సంఘం జిల్లాకు ఉత్తమ అవార్డు లభించింది. జిల్లా ఎలక్షన్ సెల్‌లో పని చేసిన ఎస్ఐ నాగరాజును ఎస్పి దామోదర్ అభినందిస్తూ అవార్డు, ప్రశంస పత్రంను అందచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## సూరాపాపిరెడ్డినగర్‌లో మౌలిక వసతులు కల్పించండి

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని సురా పాపిరెడ్డి నగర్‌లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ కాలనీ ప్రజలు ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పిసి కేశవరావు ఆధ్వర్యంలో సోమవారం ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ డానియెల్ జోసఫ్ కు వినతి పత్రాన్ని అందజేశారు సురా పాపిరెడ్డి నగర్‌లో వీధిలైట్లు వెలగక ఇబ్బందులు పడుతున్నామని, సాగర్ పైప్ లైన్ కాలనీ మీదుగా వెళు తున్నప్పటికీ తమకు బోరు నీరే దిక్కైందని వాపోయారు. సాగర్ జలాలను తమకు అందించేలా పైప్ లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. 2012లో ప్రభుత్వం తమకు పట్టాలు ఇవ్వడం జరిగిందని కానీ ఇప్పటివరకు మౌలిక వసతులు కల్పించడంలో మాత్రం దృష్టి సారించలేదని ఆవేదన వెలిబు చ్చారు. తక్షణమే కాలనీలో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. కనిగిరి చెక్ పోస్ట్ వద్ద చెరువు అలుగు వాగును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని వాటిని తొలగించాలని కోరారు. ఆక్రమణల వలన నివాస ప్రాంతాలు ముంపునకు గురి అవుతాయని ఆక్రమణకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఏడు కొండలు, పి.చెన్నమ్మ, సామ్యేలు, మధు, సుబ్బమ్మ, సుశీల, మేరీ, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వరమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి స్వామి



కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని పెట్లూరు గ్రామంలో ఇటీవల మరణించిన మూలే ఈశ్వరమ్మ కుటుంబాన్ని స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపి, మండలాల తేదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఐ రామారావుని సన్మానించిన టిడిపి నేతలు



దర్శి, మేజర్ న్యూస్: దర్శి సిఐ వై.రామారావును ముండ్ల మూరు మండల టిడిపి నాయకులు సన్మా నించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సిఐగా రామారావు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా, ఎస్‌పి ఆర్.దామోదర్ చేతులు మీదగా అవార్డు తీసుకున్నారు. అందులో భాగంగా మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ జడ్.పి.టి.సి నాగరాజు, టిడిపి యువ నాయకులు దేవినేని కోటేశ్వరరావు, గోపి యాదవ్ సిఐని కలసి సన్మానించారు.

## నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడిని కలసిన ప్రకాశం బీజేపీ నేతలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నంద్యాల జిల్లా నూతన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధుని మర్యాద పూర్వకంగా నంద్యాల పట్టణం జిల్లా ఆఫీస్‌లో కలసి శుభాకాంక్షలు తెలియచేసి వారిని పూలమాల, శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ, జిల్లా ఏస్‌సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య, నంద్యాల పట్టణ బీజేపీ జనరల్ సెక్రటరీ మధు పాల్గొనడం జరిగింది.